స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

**ఎల్‌నినో ముప్పు.. పశుగ్రాసానికి ముందస్తు చర్యలు**

- 'చెరువులు, కుంటల శిఖం భూముల్లో సాగు..
- 45 రోజుల్లో మేత అందుబాటులోకి
- నిర్వహణ బాధ్యత స్వయం సహాయక సంఘాలకు తాగునీటికీ ప్రత్యేక ఏర్పాట్లు

2

యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 146 | బుధవారం, అక్టోబర్ 14, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 12 | వెల: 5-00

YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 146 | WEDNESDAY, OCTOBAR 14, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 12 | RS : 5-00

# ఓట్‌చోరీ వ్యతిరేక నిరసనలను రాష్ట్రాలకూ విస్తరిద్దాం

- ఇండి కూటమి భేటీలో నిర్ణయం..
- దేశవ్యాప్తంగా 5 రాష్ట్రాల్లో బహిరంగ సభలు
- లక్ష్యాన్ని సాధించేదాకా పోరు: రాహుల్..
- దసరా తర్వాత హైదరాబాద్‌లో సభ
- మీడియాతో టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్..
- 25-26 తేదీల్లో సభ జరిగే చాన్స్!



న్యూఢిల్లీ: ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం తాము చేస్తున్న పోరాటాన్ని.. ఒక తార్కిక ముగింపునకు వచ్చే వరకూ కొనసాగించాలని ఇండి కూటమి నిర్ణయించింది. ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఇప్పటి వరకూ దేశ రాజధానిలో పలు నిరసన ప్రదర్శనలు నిర్వహించిన ఆ కూటమి.. తమ కార్యాచరణ ప్రణాళికను రాష్ట్రాలకు కూడా విస్తరించాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. మంగళవారం ఇక్కడ రాహుల్ గాంధీ నివాసంలో జరిగిన సమావేశంలో.. ఇండి కూటమి నేతలు, విద్యార్థి నాయకులు, పౌర సమాజానికి చెందిన నేతలు పాల్గొని, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా సోమవారం ఢిల్లీలో కనీవినీ ఎరుగని రీతిలో పెద్దఎత్తున నిర్వహించిన నిరసన ప్రదర్శన ఘన విజయం సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తంచేశారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను, అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్న విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిశ్చయించారు. ఆందోళనలను రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలో భాగంగా తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఇండి కూటమి నేతలతో పెద్ద ఎత్తున బహిరంగ సభలు కూడా నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగంగా దసరా పండుగ తర్వాత హైదరాబాద్ వేదికగా మిగతా 2లో..



# సింగరేణి కార్మికులకు దసరా కానుక

- ఒక్కొక్కరికి సగటున రూ.1,53,912 లాభాల వాటా..
- 29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్
- కార్మికుల సొంతింటి కల సాకారం..
- పెండింగ్ ఉద్యోగ సమస్యలకు 15 రోజుల్లో పరిష్కారం

హైదరాబాద్, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

సింగరేణి బొగ్గు గని కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. సంస్థ సాధించిన నికర లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు లాభాల వాటాగా పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ఏడాది సింగరేణి ఆర్జించిన రూ.1,754 కోట్ల నికర లాభాల్లో రూ.596 కోట్లను కార్మికులకు అందించనున్నట్లు తెలిపారు. దీంతో 38,737 మంది శాశ్వత ఉద్యోగులకు ఒక్కొక్కరికి సగటున రూ.1,53,912 లాభాల వాటా అందనుంది. మరోవైపు 29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున దసరా బోనస్ చెల్లించనున్నారు. మంగళవారం ప్రజాభవన్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క సింగరేణి కార్మికుల సంక్షేమానికి పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు. కార్మికులు, ఉద్యోగుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. మైనింగ్ ప్రారంభం కాని సంస్థ భూములను గుర్తించి, అనువైన ప్రాంతాల్లో నివాస స్థలాల అభివృద్ధిని పరిశీలిస్తామన్నారు. గతంలో రెవెన్యూ శాఖకు అప్పగించిన భూముల్లో మిగిలిన సుమారు 1,250 ఎకరాల కేటాయింపుల ప్రక్రియను వేగవంతం చేస్తామని మిగతా 2లో..

# రెండు ఎమ్మెల్సీలూ గెలవాల్సిందే

- రాజకీయాల్లో సెకండ్ ప్రైజ్ ఉండదు.. తేలికగా తీసుకోవద్దు
- 75 శాతం తెలంగాణను కవర్ చేసే కీలక పోరు
- రాబోయే ఎమ్మెల్సీలు ఇతర సామాజిక వర్గాలకు
- కేయూ విద్యార్థి నేతకు కార్పొరేషన్ పదవి
- ప్రజాప్రతినిధులు, డీసీసీ చీఫ్‌లతో భేటీలో రేవంత్
- హైదరాబాద్‌కు తిరిగొచ్చిన సీఎం, కాంగ్రెస్ నేతలు
- రాజకీయాల్లో సెకండ్ ప్రైజ్ ఉండదు..
- తేలికగా తీసుకోవద్దు.. గెలుపే లక్ష్యం కావాలి
- సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పుట్టినిల్లు
- రెండు సీట్లనూ రెడ్లకే ఇచ్చామనుకోవద్దు
- మిగిలినవి ఇతర సామాజిక వర్గాలకు
- ప్రజాప్రతినిధులు, డీసీసీ చీఫ్‌లతో భేటీలో సీఎం రేవంత్



న్యూఢిల్లీ: తెలంగాణలో త్వరలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలనూ కాంగ్రెస్ పార్టీయే గెలుచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయాల్లో గెలుపే ప్రామాణికమని, ఇక్కడ సెకండ్ ప్రైజ్ ఉండదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో నేతల పనితీరుపై ఆధారపడే భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని, నిర్లక్ష్యం వహిస్తే రాజకీయ జీవితం ముగిసినట్లేనని హెచ్చరించారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని తన అధికారిక నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులతో రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దాదాపు గంటకుపైగా సాగిన ఈ సమావేశంలో ప్రధానంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. నాయకులు భేషజాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలని, ఎన్నికలను ఎట్టిపరిస్థితుల్లోనూ తేలికగా తీసుకోవద్దని హెచ్చరించారు. ఈ ఎన్నికలు దాదాపు 75 శాతం తెలంగాణను కవర్ చేసే అత్యంత కీలకమైన పోరు అని పేర్కొన్నారు. ఎన్నికల బాధ్యతలను జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు సమన్వయంతో భుజానికెత్తుకోవాలన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలను ఒకే సామాజిక వర్గానికి కేటాయించారంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సూచించారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పుట్టినిల్లు అని చెప్పారు. గతంలో నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ స్థానాలు, పార్టీ పదవులు, కార్పొరేషన్ చైర్మన్ల మిగతా 2లో..



# తెలంగాణ మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం భరోసా!

- ఎన్‌హెచ్-65 విస్తరణ పనుల్లో వేగం పెంచుతాం
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి భేటీ
- ఎల్బీనగర్–హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం..
- కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జికి గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో కీలక జాతీయ రహదారులు, మౌలిక వసతుల ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. మిగతా 2లో..

# గురుకులాల టెండర్లలో రూ.800కోట్ల కమీషన్ల దందా!



- పీఎంయూ కేంద్రీకృత టెండర్లు రద్దు చేయాలి
- స్థానిక వెండర్లకే సరుకుల సరఫరా బాధ్యతలు అప్పగించాలి
- బ్లాక్‌లిస్టులో ఉన్న సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడంపై అభ్యంతరం.. హరీశ్‌రావు ఆరోపణలు

హైదరాబాద్, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు నిత్యావసర సరుకులు సరఫరా చేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన కేంద్రీకృత పీఎంయూ టెండర్లను తక్షణమే రద్దు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా పాఠశాలను ఒక యూనిట్‌గా పరిగణించి, జిల్లా కొనుగోలు కమిటీల ద్వారా స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు అప్పగించాలని కోరారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

**బ్లాక్‌లిస్టు సంస్థకు కాంట్రాక్టు ఎలా ఇచ్చారు?**

రాష్ట్రవ్యాప్తంగా 1,023 గురుకులాలు, 3 వేలకు పైగా సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు గతంలో స్థానిక వ్యాపారులు సరుకులు సరఫరా చేసేవారని హరీశ్‌రావు మిగతా 2లో..

# చినిగిపోని.. తడిసినా చెడిపోని మీ సేవ సర్టిఫికెట్లు

- 15 అత్యాధునిక భద్రతా ఫీచర్లతో కొత్త పేపర్
- ఏళ్ల తరబడి భద్రంగా దాచుకునేలా ప్రత్యేక తయారీ
- మీసేవలో జారీ చేసే సర్టిఫికెట్లకు ఇక లామినేషన్ పని లేదు
- ప్రజాభవన్‌లో ప్రారంభించిన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

ప్రభుత్వ ధ్రువపత్రాల భద్రత, మన్నిక పెంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చినిగిపోకుండా, నీళ్లు పడినా దెబ్బతినకుండా ప్రత్యేకంగా రూపొందించిన కొత్త మీ సేవ సర్టిఫికెట్ పేపర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు రాజ్ ఠాకూర్, విజయ రమణారావు, ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ టి. రవికిరణ్, అధికారులు, ప్రింటింగ్ ఏజెన్సీలు, మిగతా 2లో..





# రాజ్యాంగ వ్యవస్థలను బెదిరించే స్థాయికి కాంగ్రెస్ దిగజారింది

- సుప్రీంకోర్టు, సీజేఐపై కాంగ్రెస్ వైఖరి గర్హనీయం
- హైకోర్టు బార్ కౌన్సిల్ గేట్ వద్ద న్యాయవాదుల నిరసనలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాజ్యాంగ వ్యవస్థలను బెదిరించే స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. సుప్రీంకోర్టు, మిగతా 2లో..

## రాజ్యాంగ వ్యవస్థలను బెదిరించే స్థాయికి కాంగ్రెస్ దిగజారింది

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)పై కాంగ్రెస్, రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్న తీరు గర్హనీయమని అన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజలకున్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ గేట్ వద్ద న్యాయవాదులు నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ, సుప్రీం కోర్టు, కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్రపతి వ్యవస్థ వంటి రాజ్యాంగ సంస్థలపై ప్రతి ఒక్కరికీ గౌరవం ఉండాలని పేర్కొన్నారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను లక్ష్యంగా చేసుకుని సామాజి క మాధ్యమాల్లో కాంగ్రెస్ పెడుతున్న పోస్టు లు, ఆయన రాజీనామా చేయాలంటూ చేస్తు న్న డిమాండ్లు న్యాయవ్యవస్థపై దాడి చేయడ మేనని ఆరోపించారు. న్యాయస్థానాల వద్ద ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తూ రాజ్యాంగ సంస్థలను అప్రతిష్ఠపాలు చేయడం సరికాద న్నారు. కాంగ్రెస్‌లో సీనియర్ న్యాయవాదులు ఉన్నప్పటికీ, న్యాయపరమైన అంశాలను చట్ట బద్ధంగా పరిష్కరించుకునే మార్గాలపై రాహు ల్ గాంధీకి సరైన సలహా ఇవ్వడం లేదని విమర్శించారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను, రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడేందుకు న్యాయవాదులంతా ఏకతాటిపైకి రావడం అవసరమని అన్నారు.

### 13కోట్ల ఓట్ల తొలగింపు ఆరోపణలు అవాస్తవం

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో 13 కోట్ల ఓట్లు తొలగించారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం అబద్ధమని రాంచందర్ రావు ఆరోపించారు. ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగానే జరు గుతుందన్నారు. ఓట్ల తొలగింపునకు సంబం ధించిన ఆధారాలు ఉంటే బయటపెట్టాలని కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపైనా ఆయ న అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిం చడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ నేతలు న్యాయవ్యవస్థపై చేస్తున్న వ్యాఖ్యలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని రాంచందర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలన్నింటిపైనా ఉందన్నారు.

## ఎల్‌నినో ముప్పు.. పశుగ్రాసానికి ముందస్తు చర్యలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి పశుగ్రాస కొరత ఏర్పడే పరిస్థితులను ముందుగానే ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. నీటి వసతి ఉన్న చెరువులు, కుంటల శిఖం భూముల్లో పశుగ్రాసం సాగు చేసి, 45 రోజుల్లోగా మేతను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో నీటి తొట్టెలు నిర్మించాలని కూడా ఆదేశించింది. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ అధ్యక్షతన నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. పశుసంవర్ధక, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు పాల్గొని కార్యాచరణ అమలుపై చర్చించారు. నీటి లభ్యత ఉన్న చెరువులు, కుంటల పరిధిలోని శిఖం భూములను గుర్తించి, ఒక్కో ప్రాంతంలో ఐదు నుంచి పది ఎకరాల విస్తీర్ణంలో పశుగ్రాసం సాగు చేయనున్నారు. అనువైన భూములను గుర్తించే బాధ్యతను నీటిపా రుదల, కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖకు అప్పగించారు. సాగుకు అవసరమైన నిధుల ను ఉపాధి హామీ పథకం ద్వారా సమకూర్చ నున్నారు. అధిక దిగుబడినిచ్చే సీఎస్‌హెచ్ 24-ఎంఎఫ్ రకం పశుగ్రాసాన్ని సాగు చేయాలని నిర్ణయించారు. అవసరమైన విత్తనా లను పశుసంవర్ధక శాఖ ఉచితంగా అందిం చనుంది. గుర్తించిన భూముల్లో పశుగ్రాసం సాగు, పంట సంరక్షణ, నీటి నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించనున్నారు. భూముల గుర్తింపు నుంచి విత్తనాల సరఫరా వరకు ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. 45 రోజుల్లో పశుగ్రాసం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేయనున్నారు. పశు గ్రాసం కొరతతో పాటు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో నీటి తొట్టెల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభిం చాలని సమావేశం నిర్ణయించింది. స్థా నిక పరిస్థితులకు అనుగుణంగా పశువులకు నిరం తరం తాగునీరు అందేలా ఏర్పాట్లు చేయను న్నారు. పశుగ్రాస సాగు, నీటి తొట్టెల నిర్మా ణాన్ని సమాంతరంగా చేపట్టి క్షేత్రస్థా యిలో పనుల పురోగతిని పర్యవేక్షించను న్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే పశు సంపదపై ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, పాడి పరిశ్రమపై ఆధారపడిన గ్రామీణ కుటుంబాల జీవనోపాధిని కాపాడటం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# ఓట్‌చోరీ వ్యతిరేక నిరసనలను రాష్ట్రాలకూ విస్తరిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

భారీ మార్చ్, బహిరంగ సభ నిర్వహించనున్నట్టు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సభ నిర్వహణ తేదీ, ఇతర వివరాలను ఇండి కూటమి అగ్రనేతలు త్వరలోనే ఖరారు చేస్తారని చెప్పారు. అయితే.. ఈ నెల 25-26 తేదీల్లో ఆ సభను నిర్వహించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కాగా.. ఈ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన రాహుల్‌గాంధీ.. తమ లక్ష్యాన్ని సాధించేంతవరకూ తమ పోరు ఆగదని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థను కాపాడేందుకు అవసరమైన అన్ని పోరాటాలనూ విస్తృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు వేదికైన జంతర్ మంతర్‌ను నిరసన, ప్రదర్శనలు నిర్వహించకుండా నిషేధించడం వల్ల సమస్య తీవ్రతరం అవుతుందని, ప్రభుత్వానికి గడ్డు రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. ఎన్నికల వ్యవస్థను కుప్పకూల్చాలన్న ప్రధాన ఆలోచన నరేంద్రమోదీది అయితే దానిని అమలు చేసే నేత అమిత్ షా అని రాహుల్ ఆరోపించారు. తమ చుట్టూ వల బిగుస్తోందనే విషయాన్ని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తదితరులు గ్రహించారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని విధ్వంసం చేసిన వారు తప్పించుకోలేరని హెచ్చరించారు. ఢిల్లీ ఛలో పేరుతో తాము జరిపిన ఊరేగింపు మొత్తం దేశ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిందని రాహుల్ పేర్కొన్నారు. రాజకీయాలతో సంబంధం లేని సగటు మానవుని ఆలోచన ఈ నిరసన ప్రదర్శనలో వ్యక్తీకృతమైందన్నారు. సుప్రీంకోర్టు పట్ల, న్యాయవ్యవస్థ పట్ల ప్రతిపక్షానికి ఎంతో గౌరవం ఉందని, అది తనపాత్రను తాను పోషిస్తుందనే విశ్వాసం తమకు ఉందని రాహుల్ పేర్కొన్నారు. మోదీ ఓట్ చోరీ గురించి ప్రజలకు తెలిసిపోయిందని.. ఏం జరిగినా ప్రజల ప్రతిఘటన ఆగదని, అంతిమ విజయం ప్రజలదేనని చెప్పారు. ఈ సమావేశంలో మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, సుప్రియా సూలే, సంజయ్ రౌత్, డి.రాజా, తెలంగాణ, కర్ణాటక సీఎంలు రేవంత్, డీకే శివకుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, తెలంగాణ మంత్రులు పొంగులేటి, వివేక్, పొన్నం, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.రఘురాం రెడ్డి, సురేష్ షెట్కార్, బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఎమ్మెల్సీలూ గెలవాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

భర్తీలో ఎంత పారద ర్శకంగా వ్యవహరించామో, సామాజిక సమ తుల్యతను ఏ విధంగా పాటించామో ప్రజలం దరికీ తెలుసునని పేర్కొన్నారు. రాబోయే ఎ మ్మెల్సీ స్థానాలను మిగిలిన సామాజిక వర్గాల కు కేటాయించి ఈ లోటును భర్తీచేస్తామన్నారు. కాకతీయ వర్సిటీ విద్యార్థి నేతకు కార్పొరే షన్ చైర్మన్ పదవి ఇస్తామని ప్రకటించారు. ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చే యాలని, దసరా పండుగలోపు గ్రౌండ్‌వర్క్ అంతా పూర్తిచేసి కమిటీలను నియమించాల ని పార్టీ నేతలను సీఎం రేవంత్ ఆదేశించారు. మండల స్థాయిలో సమన్వ యం కోసం ప్రత్యే క కమిటీలు వేయాలని, జిల్లా మంత్రి, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులతో కూడి న కమిటీ జిల్లా స్థాయి బాధ్యతలను పర్య వేక్షించాలని సూచించారు. కమిటీల్లో నియ మించే ప్రతి సభ్యుడికీ తప్పనిసరిగా గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉండాలని స్ప ష్టం చేశారు. ఈ నెల 21, 23 తేదీల్లో రెండు ఎమ్మెల్సీ స్థానాలపై తాను సమీక్ష సమావేశాలు నిర్వహిస్తానని చెప్పారు. పీఆర్‌సీ ఏర్పాటు సహా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చేసిన మేలును ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్లాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధా వులను భాగస్వామ్యులను చేస్తూ ప్రచారాన్ని ముం దుకు నడిపించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 75 శాతం, మున్సిపాలిటీల్లో 80 శాతానికి పైగా స్థానాలు సాధించిన ఉత్సాహంతో ఈ రెండు ఎమ్మెల్సీల్లోనూ జయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి ఆందోళనలో పాల్గొన్న తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులను సీఎం రేవంత్ ప్రత్యేకంగా అభినందించారు. కొందరు నేతలు ఖర్గేను కలిశారు. నేతలు తమ తమ రాష్ట్రాలకు వెళ్లవలసిందిగా ఏఐసీసీ సూచించడంతో నేతలంతా రాష్ట్రానికి తిరుగు ప్రయాణమయ్యారు. సీఎం రేవంత్ సైతం హైదరాబాద్‌కు చేరుకున్నారు.

# గురుకులాల టెండర్లలో రూ.800 కోట్ల కమీషన్ల దందా!

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుచేశారు. స్థానిక వెండర్లను పక్కనపెట్టేందుకు మొదట జిల్లా యూనిట్ విధానం తీసుకొచ్చి, ఆ తర్వాత రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు భారీ ఈఎండీలు విధించారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని ఒకే యూనిట్‌గా పరిగణించి సుమారు రూ.800 కోట్ల కాంట్రాక్టును ఒకే సంస్థకు అప్పగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణ పౌరసరఫరాల శాఖలో నిబంధనల ఉల్లంఘనల కారణంగా రూ.65 కోట్ల డిపాజిట్ జప్తునకు గురై, బ్లాక్‌లిస్టులో ఉన్న సంస్థకు టెండర్ ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు. ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లోనూ నిషేధానికి గురైన సంస్థకు కాంట్రాక్టు ఇచ్చినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంలో ముడుపులు చేతులు మారాయని, నిబంధనలకు విరుద్ధంగా సబ్‌కాంట్రాక్టులు ఇచ్చారని విమర్శించారు.

### రూ.66 కోట్ల గుడ్‌విల్.. 20 శాతం కమీషన్లా?

టెండర్లలో నిబంధనలకు విరుద్ధంగా 12 మందికి సబ్‌కాంట్రాక్టులు ఇచ్చి, అక్కడి నుంచి 33 జిల్లాలకు సరఫరా బాధ్యతలు పంపిణీ చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రతి జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.66 కోట్ల గుడ్‌విల్, నెలవారీ బిల్లుల్లో 20 శాతం కమీషన్ల ఒప్పందం కుదిరిందని పత్రికా కథనాలను ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక వెండర్లు అందించే ధరల కంటే 35 నుంచి 45 శాతం అధిక ధరలకు టెండర్లు ఖరారు చేశారని అన్నారు. జూన్ నుంచే సరుకులు సరఫరా చేయాల్సిన సంస్థ ఇప్పటికీ పూర్తిస్థాయిలో సరఫరా చేయలేకపోయిందని విమర్శించారు. దసరా సెలవులకు ముందు దాదాపు 4 వేల హాస్టళ్లలో కేవలం 280 కేంద్రాలకే సరుకులు పంపారని, వాటిలోనూ నాణ్యత, బ్రాండ్, బిల్లులు, గడువు తేదీలపై సమస్యలున్నాయని ఆరోపించారు.

### ఏపీలో విఫలమైన విధానం తెలంగాణలో ఎందుకు?

ఇదే తరహా కేంద్రీకృత సరఫరా విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయగా, మూడు నెలల్లోనే రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించారని హరీశ్ రావు తెలిపారు. అక్కడ విఫలమైన విధానాన్ని తెలంగాణలో ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ నిర్ణయం వల్ల వేలాది స్థానిక చిరు వ్యాపార కుటుంబాలు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.

### పాత విధానాన్ని పునరుద్ధరించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గురుకులాలను నిర్లక్ష్యం చేస్తోందని, పేద విద్యార్థులకు అందించే భోజన సరుకుల కొనుగోళ్లలోనూ అవినీతి జరుగుతోందని హరీశ్‌రావు ఆరోపించారు. గతంలో యూనిఫాంలు, నోట్‌బుక్కులు, ట్రంక్ పెట్టెల కొనుగోళ్లలో సుమారు రూ.2,000 కోట్ల అవకతవకలు జరిగాయని తాము గతంలోనే ఆరోపించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే కేంద్రీకృత పీఎంయూ టెండర్లను రద్దు చేసి, జిల్లా కొనుగోలు కమిటీల ద్వారా స్థానిక వెండర్లకు సరఫరా బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. దీనివల్ల చిరు వ్యాపారుల జీవనోపాధి కాపాడటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన, తాజా సరుకులు అందుతాయన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే బాధిత కుటుంబాలు, విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ పెద్దఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# నేడే విడుదల!

- స్థానిక ఎన్నికల షెడ్యూలు ప్రకటన నేడు
- మూడు దశల్లో జరగనున్న 'స్థానికం'
- ఆపై పరిషత్ ఎన్నికలు.. చివరిగా పంచాయతీ
- ఈనెల 18 లేదా 19న పరిషత్ నోటిఫికేషన్
- పంచాయతీ ఎన్నికలకు వచ్చే నెలలో జారీ
- నేటి ఉదయం 11 గంటలకు షెడ్యూలు
- తక్షణం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి కోడ్
- ఒకే విడతలో ముగియనున్న మునిసిపల్, పరిషత్ పోలింగ్
- పంచాయతీ పోరు మాత్రం 3 విడతల్లో నిర్వహణ

అమరావతి, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

'స్థానిక' సమరానికి నగారా మోగేది నేడే! పల్లె నుంచి నగరం దాకా... రాష్ట్రమంతటా మరోసారి ఎన్నికల వేడే! అన్ని అడ్డంకులూ తొలగిపోయాయి! రిజర్వేషన్లు ఖరారయ్యాయి! ఇక... ఆలస్యమేమీ లేదు. రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం ఉదయం 11 గంటలకు పంచాయతీలు, పరిషత్‌లు, మున్సిపాలిటీలు-కార్పొరేషన్ ఎన్నికల షెడ్యూలును విడుదల చేయనుంది. ఆ వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుంది. స్థానిక ఎన్నికల ప్రక్రియలో తొలి ఓటు... మున్సి'పోల్స్'దే! పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల షెడ్యూలుతోపాటు నోటిఫికేషన్ కూడా బుధవారమే విడుదల కానుంది. అంటే... పట్నం బరిలో నామినేషన్ల పర్వానికి తెరలేచినట్లే! మున్సిపల్ ఎన్నికల తర్వాత జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు ఎన్నికలు జరుగుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 100 పట్టణ స్థానిక సంస్థలు, వాటిలోని వార్డులు ఈ జాబితాలో ఉన్నాయి. 'స్థానిక' ఎన్నికల ప్రక్రియ రెండో దశలో 28 జిల్లా పరిషత్‌లు, 659 జడ్పీటీసీలు, ఎంపీపీలు... 9848 ఎంపీటీసీలకు ఎన్నికలు జరుగుతాయి. ఈ నెల 18, 19 తేదీల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం నోటిఫికేషన్ జారీచేసే అవకాశం ఉంది. చివరాఖరున... పల్లెల్లో 'ఎన్నికల పంచాయతీ' జరుగుతుంది. 13,185 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, 1.32 లక్షల వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహిస్తారు. పండగల నేపథ్యంలో కొంత సమయం తీసుకుని గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నారు. వచ్చేనెల 13న లేదా 16న గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. పుర, పరిషత్ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో ముగియనుండగా... గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రం మూడు విడతల్లో నిర్వహించనున్నారు. డిసెంబరు 2 నుంచి 14 రోజుల్లో గ్రామ పంచాయతీల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. బుధవారం వెలువడే షెడ్యూల్‌లో ఈ తేదీలపై పూర్తి స్పష్టత రానుంది. నగరపాలక సంస్థల మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ఎంపిక ప్రత్యక్ష పద్ధతిలో జరగనుంది. అంటే... గ్రామ సర్పంచ్‌ల తరహాలో ప్రజలే వీరిని ఎన్నుకుంటారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ అధ్యక్షులను మాత్రం... ఎన్నికల్లో నెగ్గిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఎన్నుకుంటారు.

## కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం!

**పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ చేసిందేమీ లేదు**

**కారుణ్య నియామకాలపై రాజకీయం తగదు.. 3,189 పోస్టులు భర్తీ చేశాం.. ప్రజాభవన్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

హైదరాబాద్, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

సింగరేణి సంస్థను, కార్మికుల సంక్షేమాన్ని కాపాడేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని ప్రకటించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి, కార్మికుల సంక్షేమం కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో మొత్తం 3,189 పోస్టులను భర్తీ చేసినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. వీటిలో 752 ఎక్స్‌టర్నల్ పోస్టులు ఉండగా, 2,437 కారుణ్య నియామకాలు చేపట్టామని వివరించారు. కారుణ్య నియామకాల విషయంలో బీఆర్ఎస్ రాజకీయాలు చేయడం తగదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మారుపేర్ల సమస్యను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికులను గుర్తించకుండా నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు కార్మికులపై మొసలికన్నీరు కారుస్తోందని విమర్శించారు. సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల కోసం రూ.40 లక్షల ఉచిత ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సింగరేణి కార్మికులకు రూ.1.20 కోట్ల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. కోల్ ఇండియా ఉద్యోగులకు కూడా లేని స్థాయిలో ఈ బీమా సదుపాయాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో బీజేపీతో సన్నిహితంగా ఉన్నప్పటికీ కొత్త గనులను ఎందుకు తీసుకురాలేదని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. కేంద్రం నుంచి తగిన సహకారం అందకపోయినా కొత్త బొగ్గు బ్లాక్‌లను తీసుకురావడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు.

## సింగరేణి కార్మికులకు దసరా కానుక

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 250 నుంచి 300 వరకు ఆధారిత ఉద్యోగ నియామకాల సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. పేర్ల మార్పునకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను మానవీయ దృక్పథంతో పరిశీలిస్తామన్నారు. కార్మికులు వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో ప్రతి నెలా వైద్య మండళ్లను నిర్వహిస్తామని చెప్పారు. ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి అభివృద్ధి చేసి, నిపుణులైన వైద్యులను అందుబాటులోకి తెస్తామన్నారు. గనుల ప్రభావం ఉన్న పాత సింగరేణి జిల్లాల్లో ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. సింగరేణి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు బ్లాకులను సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తాడిచెర్ల-2, కోయగూడెం బ్లాక్-3, మణుగూరు పీకే ఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్, నైనీ బ్లాకులపై దృష్టి సారించామని చెప్పారు. బొగ్గు విక్రయాల్లో పోటీని తట్టుకునేలా ధరల విధానాన్ని మార్కెట్‌కు అనుగుణంగా పరిశీలిస్తామన్నారు. కార్మికుల భద్రతా పరికరాలను ఆరు నెలలకోసారి అందించడం, ఇతర సంక్షేమ చర్యలపైనా దృష్టి పెట్టినట్లు వివరించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణి సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. ఇప్పుడు కార్మికుల సమస్యలపై ఆ పార్టీ చేస్తున్న పోరాటం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. సమావేశంలో బొగ్గు బెల్ట్ ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం భరోసా!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి ఎన్‌హెచ్-65 విస్తరణ పనుల్లో వేగం పెంచడంతోపాటు తెలంగాణకు సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కీలకమైన ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపినట్లు సమాచారం. అలాగే కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. ఈ వంతెన నిర్మాణంతో ఎన్‌హెచ్-167కే మార్గంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య అనుసంధానం మెరుగుపడటంతోపాటు రవాణా, పర్యాటక రంగాలకు ఊతం లభించనుంది.

### హైదరాబాద్-శ్రీశైలం మార్గంపై కొత్త డీపీఆర్

హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి ఎన్‌హెచ్-765పై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మంత్రి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి స్పందించారు. ఈ ప్రాజెక్టుకు కొత్త సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి ప్రతిపాదనపైనా సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. పర్వతమాల పథకం కింద తెలంగాణలో ఐదు రోప్‌వేల నిర్మాణానికి కేంద్ర మంత్రి ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. సేతు బంధన్ పథకం ద్వారా మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్‌ఓబీ) నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. రాష్ట్రంలో 34 పనులకు కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) నుంచి నిధులు మంజూరు చేయాలని కోమటిరెడ్డి కోరగా, సంబంధిత అధికారులకు కేంద్ర మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పుల్లూరు-అలంపూర్-జట్రపోలు-పెంట్లవెల్లి-కొల్లాపూర్-లింగాల-అచ్చంపేట-డిండి-దేవరకొండ-మల్లేపల్లి-నల్గొండ మార్గాల్లోని రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనపై గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

### ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌కు ఆహ్వానం

హైదరాబాద్‌లో నవంబర్ 19 నుంచి 22 వరకు నిర్వహించనున్న ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ కార్యక్రమానికి హాజరవుతానని తెలిపినట్లు సమాచారం. తెలంగాణలో రహదారుల అభివృద్ధి, రవాణా అనుసంధానం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కేంద్రంతో సమన్వయం కొనసాగిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## చినిగిపోని.. తడిసినా చెడిపోని మీ సేవ సర్టిఫికెట్లు

(మొదటి పేజీ తరువాయి)

సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

### 15 అత్యాధునిక భద్రతా ఫీచర్లు

కొత్త మీ సేవ సర్టిఫికెట్ పేపర్‌లో 15 అత్యాధునిక భద్రతా ఫీచర్లను పొందుపరిచారు. నకిలీ సర్టిఫికెట్ల తయారీ, అనధికార నకళ్లను అరికట్టేలా వీటిని రూపొందించారు. భద్రతా కారణాలతో ఈ ఫీచర్ల పూర్తి వివరాలను వెల్లడించడం లేదు. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన ఈ పేపర్ సులభంగా చినిగిపోదు. నీళ్లు పడినా త్వరగా దెబ్బతినదు. సాధారణ వినియోగం, మడతపెట్టడం, ఎక్కువ కాలం భద్రపరచడం వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది. దీంతో సర్టిఫికెట్లను ఏళ్ల తరబడి మంచి స్థితిలో దాచుకునే అవకాశం ఉంటుంది. సాధారణ పరిస్థితుల్లో వాటికి లామినేషన్ చేయించుకోవడం తగ్గుతుంది.

### జీవితాంతం అవసరమయ్యే పత్రాలకు మరింత రక్షణ

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జనన, మరణ ధ్రువపత్రాలతో పాటు విద్య, ఉద్యోగ, ఇతర అధికారిక అవసరాలకు ఉపయోగించే సర్టిఫికెట్లు ప్రజల జీవితంలో ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. కొన్ని పత్రాలను జీవితాంతం భద్రంగా ఉంచుకోవాల్సి ఉంటుందన్నారు. అలాంటి ధ్రువపత్రాలు త్వరగా పాడవకుండా చూడటంతో పాటు వాటి విశ్వసనీయతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే ప్రభుత్వ సేవల్లో నాణ్యత, భద్రత, సౌలభ్యాన్ని మరింత పెంచే దిశగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని మంత్రి వివరించారు. కొత్త సెక్యూరిటీ పేపర్‌తో సర్టిఫికెట్ల మన్నిక పెరగడంతో పాటు నకిలీలను అరికట్టేందుకు వీలవుతుందన్నారు. ప్రభుత్వ ధ్రువపత్రాలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అనేక రకాల ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. 2011 నుంచి మీ సేవ సర్టిఫికెట్ల ముద్రణకు ప్రత్యేక సెక్యూరిటీ పేపర్‌ను వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఉన్న పేపర్ స్థానంలో మరింత నాణ్యత, భద్రత, మన్నిక కలిగిన కొత్త పేపర్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.



# యాదాద్రి భువనగిరి

## విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: సిపిఎం



**మోత్కూరు, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య);**

విద్యుత్ చార్జీల.పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ట్రూ ఆఫ్ చార్జీల రూపంలో ప్రజలను నడ్డి వీడిచే విద్యుత్ పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోత్కూరు విద్యుత్ ఏఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఈ ప్రభాకర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి డిస్కంలకు 7,635 కోట్లు ట్రూ– అప్ చార్జిల పేరుతో నష్టాలను పూడ్చుకునేందుకు అదనపు వసూళ్ల రూపంలో 2026 నవంబర్ నెలలో యూనిట్ కు 30 పైసలు డిసెంబర్ నెల బిల్లు నుండి 50 పైసల చొప్పున పెంచాలని డిస్కంలు నిర్ణయాలు తీసుకోవడం వల్ల , పేద,మధ్యతరగతి ప్రజల నడ్డివిరచడమేనన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్ తో పాటు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు అల్లాడుతుంటే మరోవైపు విద్యుత్ చార్జీల పెంపుతో వారి బ్రతుకులు మరింత భారంగా మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల నుండి డిస్కంలకు రావాల్సిన బకాయిలను రాబట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు, ఈ బారాన్ని ప్రజల మీదకు నెట్టి వేయడానికి సరికొత్త ప్లాన్ చేశారన్నారు. ఇది సరికాదని తక్షణమే యూనిట్ల మీద అదనపు విద్యుత్ చార్జిల పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతాంగానికి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ ను 18 గంటలపాటు అందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ,, రాగిభావి ఉపసర్పంచ్ పానుగుల్ల లక్ష్మి, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి యాదయ్య,బండి రవి,యాదగిరి,కందుకూరి నర్సింహ్మా,గుండు లక్ష్మి,, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానముల కన్నా అన్నదానం మిన్న



**చౌటుప్పల్, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య)**

మాహా దానాలలో అన్నదానం మహా శ్రేష్టమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని భవాని యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో సంతోషాన్ని కలిగిస్తాయని ప్రముఖ వైద్యురాలు డా శ్వేత ప్రియాంక మూల సుధీర్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో 19 వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వరగంటి రాజేందర్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు గోపగాని లక్ష్మణ్ గౌడ్, అధ్యక్షుడు వరగంటి మహేందర్ గౌడ్, కన్వీనర్ బొబ్బిళ్ళ సుభాష్ కుమార్, మారుపాక శ్రీశైలం గౌడ్, మునుకుంట్ల చంద్రశేఖర్, వరగంటి అమరేందర్ గౌడ్, కాసాని సాయి కుమార్ గౌడ్, అవిరేణి ప్రభాస్ రాజ్, దండేపల్లి శివ, బొబ్బిళ్ళ ఉత్తేజ్, వరగంటి వరుణ్ కుమార్ గౌడ్, దండేపల్లి శంకర్, మారుపాక మహేష్ గౌడ్, వినయ్, ఉడుగు గౌతమ్ గౌడ్, ఏర్కాలి అభిరామ్ గౌడ్, బిజిలి బబ్లు, మారుపాక రామ్ చరణ్ గౌడ్, వినీత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు



**చౌటుప్పల్అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య)**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బంగారుగడ్డ లో 1 ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఆసుపత్రి లోని వార్డులను రంగురంగుల పూలతో అలంకరించారు. ఆయుధ పూజ నిర్వహించారు. తెలుపు రంగు దుస్తులు ధరించి రోగులకు వైద్య సేవలు అందించడంలో తీరికలేకుండా ఉండే వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. పలు రకాల పూలను తెచ్చి బతుకమ్మలుగా పేర్చి ఆస్పత్రి ఎదుట ప్రతిష్టించి లయబద్ధంగా ఆడుతూ, గొంతెత్తి పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఆసుపత్రి ఎదుట ఉన్న దేవతకు పూజలు నిర్వహించి బోనం సమర్పించారు . పురపాలక చైర్పర్సన్ మోగుదాల పావని, బత్తుల జయమ్మ ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ సూర్య శ్రీ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఆర్ ఎం ఓ చంద్రశేఖర్, వైద్యాధికారులు డాక్టర్ వైష్ణవి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ వరలక్ష్మి ప్రియ, డాక్టర్ కావేరి, డాక్టర్ నజీమా, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అవినాష్, సీనియర్ అసిస్టెంట్ జయమ్మ, కవిత, నర్సింగ్ సూపరింటెండెంట్ లు భాగ్యమ్మ, రజనీ లక్ష్మి, హెడ్ నర్సులు అనంత, వీరమ్మ తదితరులు బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా శానిటేషన్ సిబ్బందికి నూతన వస్త్రాలను పురపాలక చైర్పర్సన్ మోగుదాల పావని, డిసిహెచ్ఎస్ సూర్య శ్రీ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. బతుకమ్మ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,**

**గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి**



**రామన్నపేట, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య)**

దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ శ్రీ ఎడ్ల మహేందర్ రెడ్డి,శిల్ప దంపతులు ఆకాంక్షించారు. మంగళవారం నాడు గ్రామంలోని మార్కండేయ కాలనీలో ఏర్పాటుచేసిన దుర్గా దేవి అమ్మవారిని దర్శించుకుని ఎడ్ల మహేందర్రెడ్డి శిల్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించి భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారని తెలిపారు.నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారికి విశేష అలంకరణ, కుంకుమార్చన, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్షలో ఉన్న భక్తులు, బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలను ఎత్తివేయాలి

**ట్రూ అప్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి**

**-సిపిఎం డిమాండ్**



**వలిగొండ, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య )**

విద్యుత్ కోతలను ఎత్తివేసి 12 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచాలనుకునే ట్రూ– అప్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఏఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ 18 గంటల కరెంటు నిరంతరాయంగా అందిస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం 6 నుంచి 8 గంటల లోపు మాత్రమే అందిస్తుందని అది కూడా సక్రమంగా అందించడం లేదని దీంతో అటు రైతాంగం తో పాటు ప్రజలందరూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కరెంటు కోతలను నివారించి నాణ్యమైన విద్యుత్ను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం అందుబాటులో ఉన్న లైన్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, కూర శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,కల్కూరి ముత్యాలు, దుబ్బ లింగం,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాస్ నరసింహ,గ్రామ శాఖ కార్యదర్శులు గూడూరు బుచ్చిరెడ్డి, పలుసం లింగం,ఆకుల రాజు, కొమ్ము స్వామి,నాయకులు మద్దెల మారయ్య, చేగురి నరసింహ, వేముల నాగరాజు,ద్యానబోయిన యాదగిరి, సల్ల ఐలయ్య,తుమ్మల నర్సిరెడ్డి,మంగ బాలయ్య, కొండూరు సత్తయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి,బొడ్డు రాములు,వడ్డేమాని మధు, కందగట్ల సాయి రెడ్డి,చెరుకు ఉపేందర్,దొడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం



**బొమ్మలరామారం, అక్టోబర్ 13(వార్తా వేదిక సూర్య) :**

మండలంలోని సోలిపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాముని తండాలో తాగునీటి సౌకర్యం కోసం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామ సర్పంచ్ చిలువేరు పావని ఇంద్రసేనారెడ్డి నూతన బోరుకు మోటార్ బిగించి తండా ప్రజలకు తాగునీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు.మంగళవారం విలేకర్లుతో సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రథమ లక్ష్యమని తెలిపారు. తండాలో తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కృష్ణారెడ్డి, వార్డు మెంబర్లు పూడూరి ఆంజనేయులు గౌడ్, ధీరావత్ స్వామి నాయక్, మాందాల రామకృష్ణ, రాచమల్ల అనూష, ధీరావత్ రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గూగుల్ స్వామి నాయక్, సత్తిరెడ్డి, బిక్షపతి, గ్రామ ప్రజలు తండా ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా పూజలు



**బొమ్మలరామారం, అక్టోబర్ 13,(వార్తా వేదిక సూర్య):**

మండల కేంద్రంలో యువజన సంఘం ఆధ్వర్యంలో 24వ వార్షికోత్సవం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా మూడవరోజు అర్ధనారీశ్వరి అవతారంలో దర్శనమిచ్చినారు. ఈ పూజలో సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గూదె బాల నర్సయ్య, బండి సత్యనారాయణ, బండి నవీన్ జూపల్లి, విజయరాములు, పండుగ రాజు ,బండి మహేష్ ,బండి రాజు ,పండుగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల నాణ్యత పెంపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

**జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి**

**గర్భిణులు, హైరిస్క్ కేసులపై నిరంతర పర్యవేక్షణ అవసరం:**

**జిల్లా కలెక్టర్**



**భువనగిరి టౌన్ అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):**

జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుంచి వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై నెలవారీ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా వైద్య సేవల అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గర్భిణుల నమోదు, ఏఎన్సీ పరీక్షలు, ప్రసవానంతర వైద్య సేవలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అర్హులైన గర్భిణులందరికీ సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, హైరిస్క్ గర్భిణులను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి వైద్యాధికారి తమ పరిధిలోని ఆరోగ్య కేంద్రాల పనితీరును సమీక్షిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించకుండా, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్తో పాటు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఆ దుర్గమాత ఆశీస్సులు ఉండాలి



**బీబీనగర్, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా బిబినగర్ మండల కేంద్రములో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో మూడవ రోజు శ్రీ శ్రీ శ్రీ దుర్గమాత శరనవరాత్రోత్సవాలలో బాగంగా ,శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటి బీబీనగర్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి మంటపంలో నేడు అన్నపూర్ణ దేవి అలంకారంలో ఉన్నటువంటి దుర్గ మాత కి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తి శ్రద్ధలతో పూజిస్తూ అమ్మవారి కృపాకటాక్షాలు బీబీనగర్ ప్రజలపైన ఎల్లపుడు ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నాను అనంతరం బీబీనగర్ మండల మాజి ఎంపిపి జడ్పీటిసీ శ్రీమతి శ్రీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంబించారు ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ టంటం రాఘవేందర్, ఉప్ప అధ్యక్షుడు నెలూట్ల బస్వారాజ్ పంజాల వెంకటేష్ గౌడ్ వార్డ్ సభ్యులు pacs డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గ మాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాండ్ లేబర్ కుటుంబాలకు పట్టా హక్కులు కల్పించాలి

**ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన భూములకు పట్టాలు, పాసుపుస్తకాలు ఇవ్వాలి...**

**తహసీల్దార్ అయ్యప్పకు వినతిపత్రం అందజేసిన సీవీఎంసీ కన్వీనర్ బోడ ముత్యాలు...**



**యాచారం, అక్టోబర్ 13 వార్తా వేదిక సూర్య):**

మండలంలోని బాండ్ లేబర్ కుటుంబాలకు ప్రభుత్వం కేటాయించిన భూములకు పట్టా హక్కులు కల్పించి, పాసుపుస్తకాలు జారీ చేయాలని సిటిజెన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ (సీవీఎంసీ) కన్వీనర్ బోడ ముత్యాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం యాచారం తహసీల్దార్ అయ్యప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన శ్రామిక యూనియన్ నాయకుడు గండు నరసింహ మాట్లాడుతూ.. సుమారు 40 ఏళ్ల క్రితం యాచారం మండలంలోని వివిధ గ్రామాల్లో బాండ్ లేబర్ కుటుంబాలను గుర్తించి, ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారికి కేటాయించిందని తెలిపారు. అయితే మొండి గౌరెల్లి, ధర్మన్నగూడ, నజిక్సింగారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కేటాయించిన భూములకు ఇప్పటికైనా పట్టాలు మంజూరు చేసి, పాసుపుస్తకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బోడ కృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ జోగు రమేష్, బడే భాగ్యమ్మ, కంబాలపల్లి జంగయ్య, కోరిక యాదయ్య, ఎట్టి జంగయ్య, గోరటి చంద్రయ్య, యాదమ్మ, నరసమ్మ, కృష్ణయ్య, జోగు సత్యం, జోగు రాములు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి: 2
సంచిక: 146
బుధవారం
14 అక్టోబర్, 2026

# 18 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి

## విద్యుత్ చార్జీల పెంపుదాలను ఉపసంహరించుకోవాలి సీపీఎం డిమాండ్



భువనగిరి టౌన్, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య)

సిపిఎం పట్టణ కమిటీల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (DE) కార్యాలయం ముందు నిరసన రాష్ట్రంలో ఎల్‌నినో తీవ్ర ప్రభావం, కరెంట్ కోతల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే నాణ్యమైన 18 గంటల కరెంటును రైతాంగానికి అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలను పెంచాలన్న ప్రతిపాదనను ప్రభుత్వము వెంటనే విరమించుకోవాలని సూచించారు. అనంతరం అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ వానాకాలం ముగింపు దశకు వస్తున్నా వర్షాభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయి సాగు నీరు అందక వరిచేలు కళ్లముందే ఎండిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంక్షోభ సమయంలో రైతులకు అండగా నిలవాల్సింది పోయి అప్రకటిత కరెంట్ కోతలతో ప్రభుత్వం రైతులను మరింత గోస పెడుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి 18 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎల్‌నినో దెబ్బకు నీటి వనరులు లేక, కరెంట్ లేక రైతులు అల్లాడుతుంటే ఇంకో వైపు ప్రజలపై చార్జీల భారం మోపడం దుర్మార్గమన్నారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) ఇటీవల డిస్కమ్‌లకు రూ. 7,635 కోట్లు ట్రూ–అప్ చార్జీల రూపంలో వసూలు చేసుకోవడానికి అనుమతి ఇచ్చిందని వారు పేర్కొన్నారు. ఇందులో వ్యవసాయ విద్యుత్ భారమైన రూ. 2,215 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నప్పటికీ, మిగిలిన రూ. 5,420 కోట్ల అదనపు భారాన్ని గృహ, వాణిజ్య వినియోగదారులపై నెట్టడం దారుణమన్నారు. విద్యుత్ సంస్థలు గత కొన్ని సంవత్సరాలుగా విదేశీ బొగ్గు, ఇంధన ధరల వల్ల నష్టపోయిన మొత్తాన్ని ఇప్పుడు సామాన్య ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని మండిపడ్డారు. ఈ చార్జీల పెంపు వల్ల ప్రధానంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని, రాబోయే బిల్లుల నుంచే ఈ భారం పడనుందని తెలిపారు. నవంబర్ బిల్లులో యూనిట్‌కు 30 పైసలు అదనంగా వసూలు చేయనున్నారని, డిసెంబర్ బిల్లు నుండి యూనిట్‌కు మరో 50 పైసలు అదనంగా పెంచనున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎల్‌నినో సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, కరెంట్ కోతలను అరికట్టి సాగునీటి కొరత లేకుండా చూస్తూ, విద్యుత్ చార్జీల పెంపును వెనక్కి తీసుకోవాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు లావుడియా రాజు, సీపీఎం పట్టణ, మండల కార్యదర్శివర్గ సభ్యులు బందెల ఎల్లయ్య , వనం రాజు , అన్నంపట్ల కృష్ణ , కొండమడుగు నాగమణి, పట్టణ, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నరసింహ, బొల్లెపల్లి లీల, వల్దాసు అంజయ్య, చింతల శివ, నాయకులు జిట్ట అంజిరెడ్డి, నరాల చంద్రయ్య, ఈర్ల రాములు, గుండెబోయిన దానయ్య, మన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి
- ఎల్‌నినో ప్రభావంపై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్
- 15 రోజుల్లో గ్రామస్థాయి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 13 వార్తా వేదిక సూర్య:

ఎల్‌నినో ప్రభావంతో రానున్న నెలల్లో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు మండల, గ్రామస్థాయిలో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాగునీరు, పశుగ్రాసం, రబీ సాగు, ప్రత్యామ్నాయ ఉపాధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. గత వర్షాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భజలాల లభ్యత తగ్గే అవకాశముందని, ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో తాగునీటి అవసరాలను గుర్తించి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, బోర్లు, చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పంపులు, మోటార్ల సమస్యలను 24 గంటల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీరు, పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు చేపట్టాలని, వరి గడ్డిని నిల్వ చేసుకోవాలని సూచించారు. రబీ సీజన్‌లో నీటి లభ్యతను బట్టి పంటలు ఎంపిక చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో గ్రామీణులకు ఉపాధి కల్పించేందుకు నీటి సంరక్షణ, భూగర్భజలాల పెంపు పనులను గుర్తించాలని ఆదేశించారు. గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించి స్థానిక సమస్యలను నమోదు చేయాలని, 15 రోజుల్లో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి అమలును పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, డీఆర్ఓ శారదాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెయ్యి రూపాయల బీమాతో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా

మోత్కూరు, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):



కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంలో బీమా ఎంతో కీలకమని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్.ఎం ఉదయ్ కుమార్ అన్నారు. తక్కువ మొత్తంతో బీమా చేయించుకున్నప్పటికీ, ఆపద సమయంలో బాధిత కుటుంబానికి పెద్ద మొత్తంలో ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌లో వెయ్యి రూపాయలతో బీమా చేయించుకున్న అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామానికి చెందిన చుక్క భిక్షం (ఖాతాదారుడు) చెట్టు కూలి మృతి చెందడంతో, ఆయన భార్య, నామినీ చుక్క సారితకు బీమా సొమ్ము రూ.20 లక్షల చెక్కును మంగళవారం అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో బీమా డబ్బులు ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తుందన్నారు. తమ కుటుంబ భవిష్యత్‌ను దృష్టిలో ఉం చుకొని బీమా సదుపాయాలపై అవగాహన పెంచుకోవాలని బ్యాంక్ అధికారులు సూచించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సీఎస్ఎం సతీష్, బీడీఎం శ్యామ్ రెడ్డి, రామ్ ప్రసాద్ రెడ్డి, బ్యాంక్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలు వేరైనా లక్ష్యం ప్రజా సేవయే కావాలి

## మేకల బాలు యాదవ్

యాదాద్రి భువనగిరి (వార్త వేధిక సూర్య):



ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని, అంతిమంగా అందరి లక్ష్యం ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధే కావాలని టీపీసీసీ ఓబీసీ జనగాం జిల్లా ఇంచార్జ్ అబ్జర్వర్ మేకల బాలు యాదవ్ (99633 69192) పేర్కొన్నారు. నాయకులు, జెండాలు మారొచ్చని, కానీ ప్రజా సంక్షేమం అనే మూల సూత్రం ఎప్పటికీ మారకూడదని ఆయన అన్నారు. ప్రభుత్వాలను ప్రశ్నించేటప్పుడు, అభిప్రాయాలు వ్యక్తపరిచేటప్పుడు శాంతియుత మార్గాలను ఎంచుకోవాలని కోరారు. సమస్యలపై చర్చలు జరగాలని, అదే సమయంలో దేశ శాంతి భద్రతలకు, ప్రజాస్వామ్య విలువలకు భంగం కలగకుండా అందరూ సంయమనం పాటించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. "పార్టీలు వేరైనా... లక్ష్యం ప్రజా సేవయే కావాలి" అని ఆయన పేర్కొన్నారు.

# గ్రాండ్ డ్యాన్స్ కాంపిటేషన్ పోటీలు

మోత్కూరు, అక్టోబర్ 13 ( వార్త వేదిక సూర్య):

యువతలో దాగున్న నాట్య ప్రతిభను ప్రదర్శించడానికి స్థానిక సేక్రెట్ హార్ట్ హైస్కూల్ లో ఈనెల 17 మధ్యాహ్నం 2 గంటల నుండి ప్రారంభిస్తున్నట్లు పసల యూత్ ఫెస్టివల్ ఇంచార్జీ మహిమ,సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ పసల మరియన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు 30ఏళ్ల లోపు ఉండాలని, గ్రూప్ రూల్ డాన్స్ పోటీలలో పాల్గొనే ప్రతి టీం లో కనీసం ఐదుగురు డాన్సర్లుగా తప్పనిసరిగా ఉండాలన్నారు. పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయలు చెల్లించాలని, కార్యక్రమంలో పాల్గొని యువతీ, యువకులందరికీ మధ్యాహ్నం భోజనం సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ క్రీడలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 25000, రెండో బహుమతిగా 15000, మూడో బహుమతిగా 10000 రూపాయలతో పాటు కన్సోలేషన్ బహుమతులు 10 మందికి 5000 రూపాయలు చొప్పున బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. పోటీలలో పాల్గొనదలుచుకునే వారు మహిమ 7995485189 , విజయ్ రెడ్డి 9866 346749 నెంబర్లను సంప్రదించాలని కోరారు ఈ పోటీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు.

మోత్కూరు, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):



శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో రోజైన మంగళవారం అన్నపూర్ణ దేవి అవతరంలోకి వచ్చిన దుర్గామాతకు స్థానిక గడి బజార్ లో మన యూత్ అసోసియేషన్ భవాని మాలదారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగ్ని గోళం నుండి బయటికి వస్తే దుర్గామాత విగ్రహం ప్రత్యేక ఆకర్షణ నిలిచిందని ఆ యూత్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన యూత్ అసోసియేషన్ నిర్వాహకులు కోమటి మత్స్యగిరి, మానుపాటి ప్రవీణ్, నిమ్మల బిక్షపతి బుంగపట్ల నవీన్ వాడపల్లి సాయి బీసుగిరి, కోమటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతుకు జనము బ్యాగును అందజేత

మోత్కూరు, అక్టోబర్ 13 ( వార్త వేదిక సూర్య):



రైతు సేవ సహకార సంఘం మోత్కూరు వారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వచ్చిన జనము ఫౌండేషన్ విత్తనాలను మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన ఆదర్శ రైతు బద్దం నాగార్జున రెడ్డికి పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,సైంటిస్ట్ డి శ్రీలత,జిల్లా విస్తరణ అధికారి రూప,సింగిల్ విండో డైరెక్టర్ ఆకుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 20 కేజీల జనము బ్యాగును మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీఈఓ కే వరలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడితో 15 గొర్రెలు మృతి

మోత్కూరు, అక్టోబర్ 13 ( వార్త వేదిక సూర్య):



మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ఊర కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి చెం దాయి. గ్రామానికి చెందిన బొడ్డు మత్స్యగిరి, లక్ష్మి నర్సులు ( తండ్రి కొడు కులు) సుమారుగా 70 గొర్రెలను తమ జీవనోపాధి కోసం పెంచుకుంటున్నా రు. తెల్లవారుజామున ఊర కుక్కలు తమ ఇంటి సమీప వద్ద దొడ్డిలో ఉన్న గొర్ల మందలపై ఒక్కసారిగా దాడి చేయడంతో 15 గొర్రెలు మృతి చెందాయి. దీంతో సుమారు 2 లక్షలు నష్టపోయామని, బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ గుండు యాదగిరి కోరారు.ఊర కుక్కల ను త్వరలో నియంత్రిస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు.



# యాదాద్రి భువనగిరి

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



భువనగిరి టౌన్ అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

భువనగిరి యూనిటీ ఫార్మసీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ పండుగను విద్యార్థులు, అధ్యాపకులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నట్లు తెలిపారు. విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డైరెక్టర్లు సోమచంద్రుడు, పి. గోవర్ధన్ రెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్. సరిత, ఏవో సునీత రెడ్డి, కళాశాల ఆచార్య బృందం మోహిని, రాజీవ్, ఇస్మాయిల్, అమర్నాథ్, నాగరాజు, బాలరాజు, మహేష్, అహ్మద్, శైలజ, ప్రియాంక, ఉమా, అనిత, శ్రీలత, సుజాత, రవీందర్, కృష్ణ, మల్లేష్, లక్ష్మి, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పోలీస్ లు




భువనగిరి టౌన్, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య)

పోలీస్ సిబ్బందిలో ఐక్యత, స్నేహభావం, ఆత్మీయ అనుబంధాలను పెంపొందించే లక్ష్యంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరిలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో 'బడా ఖానా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా గడిపారు. విధి నిర్వహణలో నిరంతరం శ్రమించే పోలీస్ సిబ్బందికి మానసిక ఉల్లాసాన్ని కల్పించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన సమయాన్ని గడిపే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, నమ్మకం, సహకారంతో విధులు నిర్వహించాలని సూచించారు. సమర్థవంతమైన సమాచార మార్పిడి, సమన్వయం, ఆరోగ్యకరమైన సంబంధాలు శాఖ పనితీరును మరింత మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఈ బడా ఖానా కార్యక్రమం పోలీస్ అధికారులు, సిబ్బంది మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని మరింత బలోపేతం చేస్తూ ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది.

# మెడల్స్ సాధించిన మోత్కూరు విద్యార్థులు



మోత్కూరు, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య);

ఈనెల 11 ,12 తేదీలలో వరంగల్ జిల్లా కెమిస్ట్రీ భవన్ లో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ జూడో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మోత్కూరు కరాటే విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించారని జూడో కోచ్ అన్నెపు వెంకట్ తెలిపారు. 23 కేజీలో ఎస్. నిత్య ,సిల్వర్ మెడల్. 44 కేజీల విభాగంలో, సిహెచ్. వీణ సిల్వర్ మెడల్ సాధించారు, ఎస్. రోషన్ ,డి .అశ్విత్, ఏ సాత్వికలు ప్రశంస పత్రాలు పొందినట్లు వెంకట్ మంగళవారం విలేకరులకు తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను జూడో ఫౌండర్, పి బాలరాజు స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి కె దశరథ రెడ్డి ,అభినందించారు. ఈ సమావేశంలో కరాటే మాస్టర్స్ బి. కార్తీక్ ,పి. మచ్చేందర్ ,పి నిఖిల్ ,యు మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి 100 పుస్తకాలు పంపిణీ



మోత్కూరు, అక్టోబర్ 13న( వార్త వేదిక సూర్య):

మోత్కూరు శాఖ గ్రంథాలయానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ధరావత్ బాలాజీ నాయక్ 100 పుస్తకాలను మంగళవారం గ్రంథాలయం చైర్మెన్ కోమటి మత్స్యగిరికి బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమౌవుతున్న నిరుద్యోగులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మోత్కూరు శాఖ గ్రంథాలయం చేపట్టిన పుస్తకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా తన వంతుగా వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రత్యేక స్టడీ మెటీరియల్ ను అందజేసినట్లు తెలిపారు. పుస్తకాల సేకరణలో మోత్కూరు గ్రంధాలయం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పుస్తకాలను బహుకరించిన ఎంపిడీఓ బాలాజీ నాయక్ కు.గ్రంథాలయ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయం ఇంచార్జీ. చిలకమర్రి బాబు చారి, పాఠకులు బయ్యని రాజు,కొయ్యలకారి జహంగీర్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# నల్లగొండ

## ఎమ్మెల్సీగా సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఎమ్మెల్సీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న తుంగతుర్తి ఎమ్మెల్యే



**మోత్కూరు, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):**

నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టుబద్రులు గా ఎమ్మెల్సీగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిందని, ఈ ఎమ్మెల్సీ మంత్రులు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన మంత్రుల ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేల సమీక్ష సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడేళ్లలో నిరుద్యోగులకు అనేక ఉద్యోగులకు నోటిఫికేషన్ ఇచ్చామని ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యమంతి కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## మోత్కూరు పోలీస్ ఇన్స్పెక్టర్ బదిలీ

**మోత్కూరు, అక్టోబర్ 13 ( వార్త వేదిక సూర్య):**



మోత్కూరు పోలీస్ ఇన్స్పెక్టర్ ( ఎస్.హెచ్.వో) వెంకటేశ్వర్లును మల్కాజిగిరి కమిషనరేట్ కు బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజి మంగళవారం ఉత్వరులు జారీ చేశారు. స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఏడాదిన్నర కాలం పోలీస్ ఇన్స్పెక్టర్ గా వెంకటేశ్వర్లు సమర్థవంతంగా పనిచేశారు. మోత్కూరు పిఎస్ నుంచి రిలీవ్ ఐ వెంటనే మల్టీ జోన్ల రిపోర్ట్ చేయాలని ఐజి ఉత్తర్వులో పేర్కొన్నారు. ఆయన స్థానంలో ఎస్.ఐ.గా కొనసాగుతున్న కొంపల్లి సతీష్ కుమార్ కు పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెట్లను తొలగింపు

**మోత్కూరు, అక్టోబర్ 13 ( వార్త వేదిక సూర్య):**



మండలంలోని పాటిమట్ల గ్రామంలో ప్రధాన రహదారిపై (కాల్వ సమీప దగ్గర) ఎదురుగా వచ్చే వాహనాలను కనిపించకుండా పెరిగిన చెట్ల కొమ్మలను గ్రామపంచాయతీ నుండి తొలగించినట్లు ఆ గ్రామ సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

**వలిగొండ, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య):**

వలిగొండ– తొర్రూరు హైవే రోడ్డుపై పల్లెర్ల స్టేజీ వద్ద మంగళ వారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మొండ్రాయి గ్రామానికి చెందిన ధరావత్ చందర్, వయస్సు 42 సంవత్సరాలు, వృత్తి కూలీ, మృతి చెందాడు. మృతుడు తన సోదరుడు చందుతో కలిసి స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌పై కూలీ పనుల నిమిత్తం వలిగొండ మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి వెళ్తుండగా, బైక్ నడుపుతున్న చందు అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి రోడ్డుపై వెళ్తున్న ఒక బర్రెను ఢీకొట్టడంతో వెనుక కూర్చున్న చందర్ కిందపడి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ నడుపుతున్న చందుకు కూడా గాయాలు కాగా, వలిగొండలోని రేణుకాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడి భార్య ధరావత్ యాకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## నామినేషన్ వేసిన కర్నాటి వజ్రమ్మ

**గట్టుప్పల అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):**



అల్ ఇండియా హ్యాండ్లూమ్ సొసైటీ బోర్డు డైరెక్టర్ ఎన్నికల్లో గట్టుప్పల గ్రామానికి చెందిన తెలంగాణ హ్యాండ్లూమ్ ప్రతినిధి కర్నాటి వజ్రమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ఇటీవల జరిగిన హ్యాండ్లూమ్ బోర్డ్ రాష్ట్ర ప్రతినిధుల ఎన్నికల్లో కర్నాటి వజ్రమ్మ విజయం సాధించి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ నెల 23న ఢిల్లీలో జరగనున్న అల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు డైరెక్టర్ ఎన్నికల్లో వారు బరిలో నిలిచారు.చేనేత రంగం అభివృద్ధికి చేనేత కార్మికుల సమస్యలు వారి సంక్షేమనికి కృషి చేస్తామని తెలిపారు.

# కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించాలి

### మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి సేవకుడిగా పనిచేస్తా: కొండ దేవన్న పటేల్



**ఆలేరు, అక్టోబర్ 13(వార్త వేదిక సూర్య):**

మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవన్న పటేల్ డిమాండ్ చేశారు. మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి, కులస్తుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఆలేరు పట్టణంలో మంగళవారం మున్నూరు కాపు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఎలుగల అంజయ్య అధ్యక్షతన సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ సభ్యులతో కలిసి కొండ దేవన్న పటేల్ మున్నూరు కాపు సంఘం కుటుంబ సభ్యత్వ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులందరూ వెబ్‌సైట్ ద్వారా కుటుంబ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. కుల జనాభా, కుటుంబాలు, సభ్యుల వివరాలను కచ్చితంగా నమోదు చేసేందుకు ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ మున్నూరు కాపులు వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ, ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు కలగలేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే ధోరణిని కొనసాగిస్తోందని విమర్శించారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించినప్పటికీ, తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల సమాజానికి ఆశించిన ప్రయోజనాలు అందడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే రూ.1,000 కోట్లు కేటాయించి మున్నూరు కాపుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు.

### సమాజానికి సేవకుడిగా పనిచేస్తా

మున్నూరు కాపు సమాజానికి సేవకుడిగా ఉంటూ వారి హక్కులు, అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతానని కొండ దేవన్న పటేల్ తెలిపారు. ప్రతి కుటుంబాన్ని సంఘటితం చేసి, ఐక్యతతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. మున్నూరు కాపులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకుని తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గైనని రాజన్న పటేల్, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రాజ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు ఎలుగల ఆంజనేయులు, ఎలుగల వెంకటేష్, మాజీ అధ్యక్షుడు ఎలుగల స్వామి, పోరెడ్డి శ్రీనివాసు, సీనియర్ నాయకులు చిరిగే శ్రీనివాసు, ఎలుగల కుమార స్వామి, పత్తి రాములు, పోరెడ్డి ప్రసాద్, అల్లం భూజలింగం తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యం

### ఆలేరులో సహకార సంఘం సర్వసభ్య సమావేశం విజయవంతం

**ఆలేరు, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య ):**



ఆలేరు హ్యాండ్లూమ్ వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం విజయవంతంగా జరిగింది. సంఘం నూతన పాలకవర్గం చైర్మన్ దాసి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి చేనేత సహకార సంఘం సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### చేనేత రంగ అభివృద్ధిపై చర్చ

సమావేశంలో సంఘం అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం, సభ్యుల సమస్యలు, చేనేత రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. చేనేత కార్మికుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాలకవర్గం కృషి చేయాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. సంఘం అభివృద్ధికి సభ్యులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, చేనేత కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చైర్మన్ దాసి శంకర్ పేర్కొన్నారు.

### చింతకింది వెంకటేశ్వర్లు సేవలు స్మరణ

ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్, వరుసగా మూడుసార్లు విజయం సాధించిన నాయకుడు చింతకింది వెంకటేశ్వర్లు ఆరో వర్ధంతిని నిర్వహించారు. చేనేత రంగానికి, సహకార సంఘానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమానికి అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా జౌళి శాఖ ఏడీఓ సత్యనారాయణ హాజరయ్యారు.

### పలువురి పాల్గొనడం

ఈ సమావేశంలో ఆలేరు మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు చింతకింది మురళి, చేనేత సంఘం వైస్ చైర్మన్ చింతకింది రంగా, కార్యదర్శి గాడిపెల్లి రమేష్, కోశాధికారి ఎలగందుల ఉమారుషి, సహాయ కార్యదర్శి బింగి నర్సింహులు, డైరెక్టర్లు అంకం మల్లేశం, అందె రాములు, ఎలగందుల పద్మ, బేతి భాగ్య, మాజీ కార్యదర్శి ఎలగందుల రామారుషి, మాజీ ఉపాధ్యక్షుడు సామల రామనర్సయ్య, పద్మశాలి మండల అధ్యక్షుడు సామల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కర్రె ఎల్లయ్య, పద్మ సుదర్శన్, చింతకింది సత్యనారాయణ, చింతకింది రామానుజం, ఎలగందుల లక్ష్మీనారాయణ, రేగోటి వెంకటేష్, చింతకింది సిద్ధులు, చింతకింది వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సహాయ కార్యదర్శిగా లావుడియా ఎర్రనాయక్

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య)**



తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నల్లగొండ జిల్లా కార్యదర్శి లావుడియా ఎర్రనాయక్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో అక్టోబర్ 10, 11 తేదీల్లో నిర్వహించిన సంఘం నాలుగో రాష్ట్ర మహాసభల్లో ఆయనను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎర్రనాయక్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల పరిరక్షణ, పోడు భూముల సమస్యల పరిష్కారం, గిరిజన చట్టాల అమలు కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. వర్షాభావం, డిండి సాగర్ ప్రాజెక్టుల్లో నీటి కొరతతో పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, నల్లగొండ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎర్రనాయక్ ఎన్నికపై జిల్లా గిరిజన నాయకులు, విద్యా ర్థులు, యువకులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## అభివృద్ధిపై కేంద్ర మంత్రితో కోమటిరెడ్డి భేటీ

### భేటీలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు, అక్టోబర్ 13(వార్త వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్రంలో రహదారులు, వంతెనలు, ఎలివేటెడ్ కారిడార్లు, రోప్‌వేల అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. సందర్భంగా తెలంగాణలో చేపట్టాల్సిన కీలక రహదారుల నిర్మాణం, వంతెనలు, ఎలివేటెడ్ కారిడార్లు, రోప్‌వేలతో పాటు పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో చర్చించారు. రాష్ట్రంలో రవాణా సదుపాయాల మెరుగుదల, రహదారుల అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఈ భేటీలో ప్రస్తావించారు. తెలంగాణలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

## భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యం

### ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలి

### యాదగిరిగుట్ట దేవస్థాన చైర్మన్ మన్నే సత్యనారాయణ రెడ్డి

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన అభివృద్ధికి ఉద్యోగులందరూ అంకితభావంతో, సమన్వయంతో పనిచేయాలని ధర్మకర్తల మండలి చైర్మన్ మన్నే సత్యనారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట దేవస్థానంలో వివిధ విభాగాల సిబ్బందితో చైర్మన్, ఈవో, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడంతో పాటు మెరుగైన సౌకర్యాలు అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. దర్శన సౌకర్యాలు, క్యూలైన్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీరు, అన్నప్రసాదం వంటి అంశాలపై సిబ్బంది నుంచి సూచనలు స్వీకరించారు. దేవస్థాన అభివృద్ధికి ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. దేవస్థాన ఈవో జె. భవాని శంకర్ మాట్లాడుతూ.. భక్తులు, సిబ్బంది దేవస్థానానికి రెండు కళ్లలాంటి వారని పేర్కొన్నారు. ఉద్యోగులు రాగద్వేషాలకు అతీతంగా క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు విజయేందర్ గౌడ్, ఈశ్వరమ్మ, లక్ష్మీనారాయణ, గుండా మల్లయ్య, ప్రధాన అర్చకులు కాందూరు వెంకటాచార్యులు పాల్గొన్నారు.

## విజయమ్మ పార్థివ దేహానికి CPI నేతల నివాళి

**నాంపల్లి అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):**



నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని పసునూరు గ్రామంలో సీనియర్ కామ్రేడ్ ప్రకాష్ తల్లి విజయమ్మ మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న పలువురు ప్రముఖులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ కామ్రేడ్ నెల్లికంటి సత్యం పసునూరు గ్రామానికి చేరుకుని విజయమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్. అంజయ్య చారి, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతళ్ళ రాజు, అలాగే పలువురు సిపిఐ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని విజయమ్మకు తుది వీడ్కోలు పలికారు.

## పోలీసుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు

### భువనగిరిలో ఘనంగా 'బడా ఖానా' కార్యక్రమం

### పోలీస్ సిబ్బందిలో ఐక్యత, స్నేహభావం పెంపొందించడమే లక్ష్యం: ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 13(వార్త వేదిక సూర్య):**




యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం భువనగిరిలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో 'బడా ఖానా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఆనందంగా గడిపారు.విధి నిర్వహణలో నిరంతరం శ్రమించే పోలీస్ సిబ్బందికి మానసిక ఉల్లాసాన్ని కల్పించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన సమయాన్ని గడిపే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, నమ్మకం, సహకారంతో పనిచేయాలని సూచించారు. విధి నిర్వహణలో సమర్థవంతమైన సమాచార మార్పిడి, సమన్వయం, పరస్పర సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో ఆరోగ్యకరమైన సంబంధాలను కొనసాగించడం ద్వారా శాఖ పనితీరును మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. బడా ఖానా కార్యక్రమం పోలీస్ అధికారులు, సిబ్బంది మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని, ఆత్మీయ అనుబంధాలను మరింత బలోపేతం చేసింది. కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడిపిన ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

వార్త వేదిక సూర్య

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

GENARALNEWS

బుధవారం

14 అక్టోబర్ 2026


# భక్తులకు మరిన్ని సౌకర్యాలు

- అభివృద్ధి పనులకు పాలక మండలి ఆమోదం
- పాదరక్షల భద్రతలో అదనపు రుసుములకు స్వస్తి-
- అన్నప్రసాద సత్రం వద్ద షెడ్ ఏర్పాటు
- ఈ నెల 30న రాయగిరి ఆర్చిగేట్ నిర్మాణానికి భూమిపూజ




యాదాద్రి భువనగిరి , అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు దేవస్థానం చైర్మన్ మన్నె సత్యనారాయణరెడ్డి తెలిపారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు.

## పాదరక్షల భద్రతలో మార్పులు

భక్తుల పాదరక్షల విలువను బట్టి అదనపు రుసుములు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఆ విధానానికి స్వస్తి పలకాలని పాలక మండలి నిర్ణయించినట్లు చైర్మన్ తెలిపారు. దీంతో భక్తులపై అదనపు ఆర్థిక భారం తగ్గనుంది. అలాగే అన్నప్రసాద సత్రానికి వచ్చే భక్తులు ఎండ, వర్షాలకు ఇబ్బందులు పడకుండా సత్రం ముందు భాగంలో షెడ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

## రాయగిరి వద్ద ఆర్చిగేట్ నిర్మాణం

భువనగిరి మండలం రాయగిరి వద్ద దేవస్థానానికి చెందిన స్థలంలో ఆకర్షణీయమైన ఆధునిక డిజైన్లతో ఆర్చిగేట్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. నిర్మాణానికి సంబంధించిన డ్రాయింగ్స్‌ను పరిశీలించి ఆమోదించామని, ఈ నెల 30న శుభముహూర్తంలో భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## విద్యాపీఠాలు, పాతగుట్ట ఆలయ అభివృద్ధి

ఆధ్యాత్మిక విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సంస్కృత విద్యాపీఠంతో పాటు ఏరోనాటిక్స్/ఎస్కేఎల్ విద్యాపీఠాల ఏర్పాటుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు చైర్మన్ వివరించారు. విద్యాసంస్థల్లో ఫర్నిచర్, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. పాతగుట్ట ఆలయాన్ని సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఆధునీకరించేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఆలయం పక్కన వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేందుకు నిత్యకల్యాణ మండపం నిర్మాణానికి సంబంధించిన సవరించిన తుది డిజైన్లను కూడా ఆమోదించినట్లు వెల్లడించారు.

## మూడు రోజులపాటు కార్తీక మాస ఉత్సవాలు

కార్తిక మాసం సందర్భంగా మూడు రోజులపాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో దేవస్థాన ఉద్యోగులతో పాటు పదవీ విరమణ పొందిన ఉద్యోగులను కూడా భాగస్వాములను చేసే ప్రతిపాదనపై చర్చించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సాధారణ ఉద్యోగులతో పాటు యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి సంస్థ (వైటీడీఏ) సిబ్బందికి వర్తించే మౌలిక సదుపాయాలు, ప్రయోజనాల కల్పనకు అవసరమైన క్లియరెన్స్ సిద్ధం చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.

## భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యం

ఆలయానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, పాదరక్షల భద్రత, అన్నప్రసాద సత్రం తదితర ప్రాంతాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడటంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవసరమైన వసతులను మెరుగుపరచడంపై పాలకమండలి దృష్టి సారించిందని చైర్మన్ పేర్కొన్నారు. అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు తూళ్ల విజయేందర్ గౌడ్, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, గుండా మల్లయ్య, కె. స్వాతి, ఎం. రాఘవేందర్‌రావు, డా. లక్ష్మీనారాయణ నాయక్, ఎక్స్ అఫీషియో దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హన్మంతరావు, దేవస్థానం ఈఓ జె. భవానీ శంకర్ పాల్గొన్నారు.

---

# హోటళ్ల నిర్మాణానికి స్థలాల గుర్తింపు

### వైజాగ్ కాలనీలో రూ.5 కోట్లతో రిసార్ట్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు ప్రతిపాదన




నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య )

జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కీలక అడుగు పడింది. బుద్ధవనం, దేవరకొండ కోట, వైజాగ్ కాలనీ, ఛాయా సోమేశ్వర ఆలయం తదితర ఐదు ప్రాంతాల్లో పర్యాటక హోటళ్ల నిర్మాణానికి స్థలాలను గుర్తించినట్లు స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) త్వరలో సమర్పిస్తామని వెల్లడించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జిల్లాలో పర్యాటక అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. వైజాగ్ కాలనీలో రూ.5 కోట్లతో రిసార్ట్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.దేవరకొండ కోట, ఛాయా సోమేశ్వర ఆలయాల వద్ద భద్రత కోసం సెక్యూరిటీ గార్డులను నియమించాలని వాణి ప్రసాద్ ఆదేశించారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 142 పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు వాణి ప్రసాద్ పేర్కొన్నారు. పర్యాటకంగా ప్రాధాన్యం ఉన్నప్పటికీ తగినంత ప్రచారం పొందని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటికి సంబంధించిన వివరాలు, ఫొటోలు, వీడియోలను పంపించాలని అధికారులను ఆదేశించారు.

# అఖిలభారత రైతు మహాసభలు జయప్రదం చేయండి

### సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి



నాంపల్లి అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో అఖిలభారత రైతు 36వ మహాసభలు నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ మహాసభల జయప్రదం కోరుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏఐకేఎస్ అఖిలభారత 36 రైతు మహాసభలు జయప్రదం చేయాలని గ్రామ గ్రామాన ప్రచార నిర్వహిస్తున్నా మనీ తెలియజేశారు నాటి బ్రిటీ సామ్రాజ్యవాదం వలస వాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 1936లు అఖిలభారత కిసాన్ సభ ఏర్పడిందని నేటికీ 90 సంవత్సరాలు అవుతున్న ప్రపంచ గుర్తింపు పొందిన వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటల పురిటి గడ్డ నలగొండ లో మొట్టమొదటిసారిగా అఖిలభారత కిసాన్ సభ 36వ రైతు జాతీయ మహాసభలు నవంబర్ 15 16 17 18 తేదీల్లో జరుగుతూ ఉన్నాయని ఈ మహాసభలకు జాతీయ నాయకత్వం దేశవ్యాప్తంగా ఉన్నటువంటి రైతాంగ నాయకులంతా రెండు వేల మంది నాలుగు రోజులపాటు ఈ సభలో పాల్గొని చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు కాకలు తీరిన రైతు ఉద్యమ నేతలు దేశం నలుమూలల నుండి రానున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ముఖ్యంగా నలగొండ జిల్లా ప్రాజెక్టులు రిజర్వాయర్లు పూర్తి చేయాలని సిపిఐ(ఎం) రైతు సంఘం పాదయాత్రలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ముఖ్యంగా కిష్టరాంపల్లి రిజర్వాయర్ పూర్తిచేసి సాగు తాగునీరు అందించాలని రైతాంగాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు వివిధ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ప్రభుత్వం చేసే భూ సేకరణ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని రైతు పక్షాన పోరాటంలో సాగిస్తున్నాము అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ ఐక్య పోరాటాలు నిర్వహిస్తుంది పోరాడుతుందని ఆయన తెలియజేశారు నవంబర్ 15న జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా రైతులు తరలి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత పాల్గొన్నారు.

---

# జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- 18 పాఠశాలల్లో కొత్త గ్రంథాలయాలు.. వలిగొండలో నూతన భవనం
- జిల్లా కేంద్ర గ్రంథాలయం డిజిటలైజేషన్‌కు ఆమోదం

ప్రధాన అంశాలు:

- 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌కు ఆమోదం
- తుర్కపల్లిలో గ్రంథాలయ భూమికి ఫెన్సింగ్
- ఐదు శాఖా గ్రంథాలయాల్లో మరుగుదొడ్ల నిర్మాణం
- ఇతర గ్రంథాలయాల్లో మౌలిక వసతుల మెరుగుదల




యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

పాఠకులు, విద్యార్థులు, నిరుద్యోగ యువతకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఎండీ అవేస్ ఉర్ రెహమాన్ చిస్తీ తెలిపారు. మంగళవారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని గ్రంథాలయాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. సమావేశంలో 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌తో పాటు పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.

## 18 పాఠశాలల్లో కొత్త గ్రంథాలయాలు

జిల్లాలోని 18 పాఠశాలల్లో నూతనంగా గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వలిగొండ శాఖా గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించడంతో పాటు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయనున్నారు. తుర్కపల్లిలో గ్రంథాలయానికి రిజిస్టర్ అయిన భూమిని పరిరక్షించేందుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నారు.

## ఐదు గ్రంథాలయాల్లో మరుగుదొడ్ల నిర్మాణం

పోచంపల్లి, రాజపేట, నారాయణపురం, రామన్నపేట, ఆలేరు శాఖా గ్రంథాలయాల్లో మరుగుదొడ్లు నిర్మించాలని సమావేశంలో నిర్ణయించారు. జిల్లాలోని ఇతర గ్రంథాలయాల్లో పెయింటింగ్ పనులు చేపట్టి వాటి రూపురేఖలను మెరుగుపరచనున్నారు. అలాగే గ్రంథాలయాల్లో పేరుకుపోయిన పాత దినపత్రికలు, వారపత్రికలను నిబంధనల ప్రకారం వేలం వేయాలని నిర్ణయించినట్లు చిస్తీ తెలిపారు. సమావేశంలో ఆమోదించిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, గ్రంథాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, డీపీవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్. వంశీకృష్ణ, వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

---



# సూర్యాపేట

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నాంపల్లి అక్టోబర్13(వార్త వేదిక సూర్య)

నలగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్‌లలో పూల గణేష్ – మహేశ్వరి దంపతుల కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి దీవించారు. చిన్నారిని ఆశీర్వదించిన వారిలో నాంపల్లి మండల మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, నాంపల్లి టౌన్ ఉప సర్పంచ్ పానుగంటి నిర్మల – వెంకటయ్య గౌడ్, మాజీ వార్డు మెంబర్ పూల చిన్న వెంకటయ్య, పూల వేలాద్రి, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, సోషల్ మీడియా కన్వీనర్ కామిశెట్టి యాదయ్య (ఛత్రపతి), పూల ఆనంద్, పూల నాగరాజుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తుల సమస్యలపై పాలకమండలి దృష్టి

- గిరిప్రదక్షిణ మార్గంలో మరుగుదొడ్లు, సూచిక బోర్డులు.. డార్మెంటరీ హాల్ ఏర్పాటుపై చర్చ

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై మంగళవారం నిర్వహించిన ధర్మకర్తల మండలి సమావేశంలో చర్చించారు. గిరిప్రదక్షిణ చేసే భక్తులు ఎదుర్కొంటున్న మరుగుదొడ్ల సమస్యతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కొరతను సమావేశంలో ప్రస్తావించారు. ధర్మకర్త పోచబోయిన ఈశ్వరమ్మ తెలుగు ప్రభ దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని ప్రస్తావిస్తూ, గిరిప్రదక్షిణ చేసే భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పాలకమండలి దృష్టికి తీసుకువచ్చారు. ధర్మకర్త తూళ్ల విజయేందర్ గౌడ్ కూడా ఈ అంశాలకు మద్దతు తెలిపారు. భక్తులకు మార్గనిర్దేశం చేసేందుకు అవసరమైన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కొండపై బస్టాండ్ వద్ద భక్తులకు అందుబాటులో ఉండేలా డార్మెంటరీ హాల్ సౌకర్యం కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ అంశాలపై ధర్మకర్తల మండలి చైర్మన్ మన్నే సత్యనారాయణరెడ్డితో పాటు ఇతర సభ్యులు సానుకూలంగా స్పందించారు. గిరిప్రదక్షిణకు వచ్చే భక్తులకు మరుగుదొడ్లు, సూచిక బోర్డులు, విశ్రాంతి సౌకర్యాలు అందుబాటులోకి వస్తే వారి ఇబ్బందులు తగ్గి యాత్ర మరింత సౌకర్యవంతంగా మారుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల సమస్యలను వెలుగులోకి తెచ్చిన తెలుగు ప్రభ దినపత్రికకు పలువురు ధన్యవాదాలు తెలిపారు.

## మల్టీ పర్పస్ వర్కర్లకు సత్కారం



చండూరు, అక్టోబర్ 13(వార్త వేదిక సూర్య):

చండూరు మండలం ఉడుతలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మల్టీ పర్పస్ వర్కర్లను పాలకవర్గం ఘనంగా సత్కరించింది. సర్పంచ్ కావలి శివాని సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వర్కర్ల సేవలను ప్రశంసిస్తూ వారికి ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో పాటు బూట్లు, గ్లౌజులు, సబ్బులు, సర్ఫ్, నూనె డబ్బాలతో కూడిన సేఫ్టీ కిట్లను అందజేశారు.గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో వర్కర్ల పాత్ర కీలకమని, ఎవరూ వారిని అవమానించేలా మాట్లాడకూడదని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, ఉపసర్పంచ్ రజిత రమేష్, కాంగ్రెస్ నాయకులు గంట తులసయ్య, వార్డు సభ్యులు అమృత యాదయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలు వేగవంతం చేయాలి



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య )

జిల్లాలో ప్రజలకు ఆధార్ సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్ని వయసుల వారికి ఆధార్ నమోదు సేవలు అందేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఐదు, 15 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్న పిల్లలకు ఉచితంగా నిర్వహించే తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్‌పై విద్యాశాఖ, ఐసీడీఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారి కొత్త ఆధార్ నమోదు దరఖాస్తుల పరిశీలన, రాష్ట్ర పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న ప్యాకెట్ల క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.జిల్లాలోని ఆధార్ నమోదు కిట్ల పనితీరును సమీక్షించి, సాంకేతిక సమస్యలు ఉన్న వాటిని వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు. ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, మారుమూల గిరిజన ఆవాస ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# పాలమూరు పోరాట చరిత్రలో చెరగని పేరు.. పండుగ సాయన్న

**- నవాబుపేటలో నేడు కాంస్య విగ్రహావిష్కరణ.. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి...**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య):**

పేదల పక్షాన నిలిచి, అన్యాయాన్ని ఎదిరించిన పోరాట యోధుడు పండుగ సాయన్న. పాలమూరు ప్రాంత చరిత్రలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆయనను స్మరించుకుంటూ నవాబుపేటలో బుధవారం, అక్టోబర్ 14న కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమంపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

**మెరుగోనిపల్లిలో జననం.. పాలమూరుతో అనుబంధం..**

మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని మెరుగోనిపల్లి గ్రామంలో జన్మించిన పండుగ సాయన్నకు పాలమూరు ప్రాంతంతో విడదీయలేని అనుబంధం ఉంది. ఆనాటి







సామాజిక పరిస్థితుల్లో పేదలు, బలహీన వర్గాలు ఎదుర్కొన్న సమస్యలు, దోపిడీకి వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయింది. ఆయన జీవితానికి సంబంధించిన చారిత్రక కథనాలు నేటికీ పలువురికి స్ఫూర్తినిస్తున్నాయి.

**అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక..**

పండుగ సాయన్న పేరు ప్రస్తావనకు వస్తే ఆయన ధైర్యసాహసాలు, పోరాట పటిమ గుర్తుకొస్తాయని స్థానికులు పేర్కొంటారు. సామాజిక అసమానతల మధ్య అణగారిన వర్గాల పక్షాన నిలిచిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని చెబుతారు. ఆయన చరిత్రను స్మరించుకోవడం ద్వారా సమానత్వం, ఆత్మగౌరవం, అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం వంటి విలువలను భావితరాలకు అందించవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధం..**

పండుగ సాయన్న సేవలు, పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ నవాబుపేటలో కాంస్య విగ్రహావిష్కరణకు ముదిరాజ్ సంఘం నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి సంఘం ప్రతినిధులు, అభిమానులు, ప్రముఖులు, ప్రజలు హాజరుకానున్నారు. విగ్రహావిష్కరణతో పండుగ సాయన్న చరిత్రను యువతకు పరిచయం చేయడంతో పాటు ఆయన పోరాట స్ఫూర్తిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని నిర్వాహకులు భావిస్తున్నారు. పాలమూరు గడ్డపై జన్మించి ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిన పండుగ సాయన్నకు నివాళు లర్పించేందుకు నవాబుపేట నేడు సిద్ధమయింది.



## మహబూబ్‌నగర్

# మహిళల స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణ దోహదం

**ప్రశాంతంగా ఫైనల్ పరీక్షలు పూర్తి..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 13( వార్తా వేదిక సూర్య):**



మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో నిరుద్యోగ మహిళలకు అందిస్తున్న వివిధ నైపుణ్య శిక్షణ కోర్సుల ఆరవ బ్యాచ్ తుది పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పరీక్షలను సెట్విన్ అధికారులు, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఇన్‌ఛార్జ్ నిజలింగప్ప పరిశీలించారు. మహిళలకు వృత్తి నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించడం, స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమాల లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ పరీక్షల నిర్వాహకులు హాజీ అలీ, సరిత, అజిమత్ ఉన్నీసా, లత తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి దంపతులు

**- రెడ్డి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య):**



షాద్‌నగర్ నియోజకవర్గంలో రెడ్డి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తన సతీమణి రామాదేవితో కలిసి పాల్గొని మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మహిళల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. మన సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలకమని అన్నారు. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రామాదేవి మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అనురాధ రెడ్డి, మంజుల రెడ్డి, విశాల శ్రవణ్ రెడ్డితో పాటు పలువురు మహిళలు, రెడ్డి కుటుంబాల సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

# రైతులకు కోతలు లేకుండా కరెంటు ఇవ్వాలి

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 13 ( వార్త వేదిక సూర్య ):**

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ రైతులకు ప్రభుత్వం 24 గంటల కరెంటు కోతలు లేకుండా ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు బిజినపల్లి మండల కేంద్రంలో విద్యుత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఆఫీస్ లో ఎవరు లేకపోవడంతో తలుపులకు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు రైతులు వేసిన పంట పూర్తిగా ఎండిపోతున్నదని ముఖ్యంగా వరి వేరుశనగ మినుము పంటలు వేశారని అవి పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు అదేవిధంగా కరెంట్ పై ఆధారపడి జీవిస్తున్న ల్యాండ్రీ షాపులు ఎలక్ట్రికల్ షాపులు పూర్తిగా మూసి వేసుకునే పరిస్థితి ఏర్పడిందని




అన్నారు ప్రభుత్వం చొరవ తీసుకొని అంతరాయం లేకుండా కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కే మల్లేష్, డి మల్లేష్, జంపులేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్- రిజిస్ట్రేషన్ మేళాలి

**పెద్దపల్లి, అక్టోబర్ -13, (వార్త వేదిక సూర్య):**




పెద్దపల్లి జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్ , రిజిస్ట్రేషన్ మేళా 14 వాఖీశీఏవతీ 2026 నాడు నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార భద్రత అధికారి తెలిపారు. ఈ మేళా పెద్దపల్లి నందు ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయం గది నెం. 104 లో ఉదయం 11.00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించబడుతోందనీ తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాల కొరకు మొబైల్ నంబర్ 9666587569 ను సంప్రదించాలని తెలిపారు.

# కృష్ణా జలాలపై కాంగ్రెస్‌ది రాజకీయ డ్రామా!

**రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ఒప్పందాలే ముఖ్యమా?**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య):**



కృష్ణా నది నుంచి తెలంగాణకు విడుదల చేసిన 2.5 టీఎంసీల నీటి వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయంటూ మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతుల సాగునీటి అవసరాలపై చిత్తశుద్ధి ఉంటే శాశ్వత నీటి హక్కుల సాధనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**శాశ్వత నీటి హక్కులపై స్పష్టత ఏది?**

కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాలు, ప్రాజెక్టుల హక్కుల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని లక్ష్మారెడ్డి కోరారు. తాత్కాలికంగా నీటిని విడుదల చేయడం ద్వారా రైతుల దీర్ఘకాలిక సాగునీటి సమస్యలు పరిష్కారం కావని పేర్కొన్నారు.

**రైతుల సమస్యలను పట్టించుకోవాలి..**

రైతుబంధు చెల్లింపులు, రాబోయే పంటలకు సాగునీటి భరోసాపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే నీటి విడుదల అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, పాలమూరు ప్రాంత రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డాక్టర్ సి. లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్‌గా జీఎంఆర్

**- దేవరకద్ర నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య):**

దేవరకద్ర ఎమ్మెల్యే గవినెల్ల మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్)కు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నియామకం చేపట్టారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడిగా జీఎంఆర్‌కు గుర్తింపు ఉందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి. పట్టభద్రులతో సత్సంబంధాలు కలిగి ఉండటం, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర కీలకమని అభిప్రాయపడ్డాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థికి మెజారిటీ సాధించే దిశగా జీఎంఆర్ కృషి చేస్తారని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.






# తీన్మార్ మల్లన్న పాదయాత్రకు బీసీ జేఏసీ నాయకులు సంపూర్ణ మద్దతు

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 13 ( వార్త వేదిక సూర్య)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తీన్మార్ మల్లన్న గారి బీసీ రాజ్యాధికార పాదయాత్ర గురువారం సాయంత్రం 5 గంటలకు ఉంటుందని, ఈరోజు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీల హక్కుల కోసం, సమానత్వం కోసం, రాజ్యాధికారం కోసం తీన్మార్ మల్లన్న గారి బీసీ రాజ్యాధికార పాదయాత్ర జడ్చర్ల నుండి వట్టెం, బిజినపల్లి మండలం మీదుగా నాగర్ కర్నూల్ వరకు ఈ నెల 15వ తేదీ గురువారం రోజున సాయంత్రం 5 గంటలకు ఉంటుందని తెలిపారు. ఈ పాదయాత్రకు అన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగస్తులు మరియు పార్టీలకతీతంగా వివిధ రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి బీసీ నాయకులు, తదితర అన్ని శాఖల వారు పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా బీసీలందరూ ఏకమై, ఏకతాటిపైకి వచ్చి తీన్మార్ మల్లన్నకు మద్దతుగా బీసీల ఐక్యతను చాటుతూ పాదయాత్రను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు అందరికీ విజ్ఞప్తి చేశారు. లిఈ కార్యక్రమంలోలి బీసీ జేఏసీ సీనియర్ నాయకులు దాసర్ల వెంకటస్వామి, రాజేందర్ గౌడ్, కాళ్ల నిరంజన్, సత్యశీల సాగర్, కన్వీనర్ శివ శంకర్ యాదవ్, కో-కన్వీనర్లు కుంభం మల్లేష్ గౌడ్, చర్ల ఇటికాల లక్ష్మయ్య. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు బీసం ఆంజనేయులు, బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అరవింద చారి, లక్ష్మయ్య, తిరుపతయ్య, శరత్, దాసరాజు శ్రీనివాసులు, పూలే జాతర కమిటీ యువజన సంఘం నాయకులు భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎం ఈ ఎఫ్ అడహాక్ కమిటీ ఎన్నిక

**జిల్లా కమిటీ కన్వీనర్‌గా "కాళ్ల ప్రసాద్**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 13 ( వార్త వేదిక సూర్య)**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి,ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరపాగ ప్రభాకర్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ అడిషనల్ సెక్రటరీ గాలి యాదయ్య హాజరయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ కన్వీనర్ గా "కాళ్ల ప్రసాద్ ""మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా నాలుగు డివిజన్లకు కో కన్వీనర్లను కూడా ఎన్నుకోవడం జరిగింది

నాగర్ కర్నూల్ డివిజన్ మిద్దె సైదులు.

అచ్చంపేట డివిజన్ సుదపాక వెంకటయ్య

కల్వకుర్తి ఇంజమూర్ భాస్కర్

కొల్లాపూర్ ఎల్ల పోగు లక్ష్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి సీనియర్ ఎంఈఎఫ్ నాయకులు ఆది సురేందర్, కారంగి నరసింహులు,మిద్దె పరుశురామ్, బాల లక్ష్మణ్, నాగభూషణము, తిరుపతయ్య, పాండు, ఎల్లయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 146 ॥ బుధవారం ॥ అక్టోబర్ 14, 2026



# పెద్దపల్లి

## వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, అక్టోబర్-13, (వార్త వేదిక సూర్య):**



వెట్టిచాకిరీ నిర్మూలన, నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వెట్టిచాకిరీ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన స్వేచ్ఛా రథాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వెట్టిచాకిరీ నిర్మూలనకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ, వెట్టిచాకిరీ నిర్మూలన, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు సకాలంలో ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వెట్టిచాకిరీకి సంబంధించిన ఘటనలు ఎక్కడైనా గుర్తించినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

**వెట్టిచాకిరీ ఘటనల సమాచారం కోసం టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్**

వెట్టిచాకిరీకి సంబంధించిన ఘటనలను తెలియజేయడానికి, బాధితులకు సకాలంలో ప్రభుత్వ సహాయం అందేలా జోక్యం కోరడానికి టోల్‌ఫ్రీ బాండెడ్ లేబర్ హెల్ప్‌లైన్ 080-69434343 అందుబాటులో ఉందని తెలిపారు. వెట్టిచాకిరీ బాధితులు, ఈ తరహా ఘటనల గురించి తెలిసిన వారు హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని సూచించారు. స్వేచ్ఛా రథం ద్వారా ప్రజలకు వెట్టిచాకిరీ వల్ల కలిగే అనర్థాలు, దాని నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై వెట్టిచాకిరీ నిర్మూలనకు సహకరించాలని కోరారు.

**వెట్టిచాకిరీ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి**

ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా, స్వేచ్ఛగా, ఎలాంటి దోపిడీకి గురికాకుండా పనిచేసే పరిస్థితులు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వెట్టిచాకిరీని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వ శాఖలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని, బాధితులకు అండగా నిలుస్తూ వెట్టిచాకిరీ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్**




**పెద్దపల్లి,అక్టోబర్ -13, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జిల్లాల్లో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ఎ. వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి ఐడీఓసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.పత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ మాట్లాడుతూ,లి బతుకమ్మ వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, రవాణా, పార్కింగ్, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను విస్తృతంగా సేకరించి, ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

**పాటల ద్వారా సూపర్ ఎల్‌నినోపై అవగాహన కల్పించాలి**

ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలు పాటల్లో ప్రతిబింబించేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన సందేశాలతో పాటలు రూపొందించేలా ప్రజలను, మహిళా సంఘాలను, యువతను ప్రోత్సహించాలని తెలిపారు. బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించే వేదికగా కూడా వినియోగించుకోవాలని సూచించారు.

**పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాలకు బదిలీ చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ ప్రాజెక్టులను సంబంధిత స్థానిక ఇంజినీరింగ్ శాఖల సమన్వయంతో చేపట్టి, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలకు బదిలీ చేసిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక ఇంజినీరింగ్ శాఖలకు పనుల బాధ్యతలు అప్పగించి, పనుల అమలు, నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత బిల్లులను పర్యాటక కార్పొరేషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాలో సంబంధిత ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా ఇంజినీరింగ్ శాఖలకు లేదా తగిన సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధి, భూమి లభ్యత, నిర్మాణ పనులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, అమలు గడువు వంటి అంశాలను డీపీఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.

**నిధుల వనరులను పరిశీలించి పర్యాటక ప్రణాళిక రూపొందించాలి**

ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళికతో పాటు ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, అమలు విధానం, పర్యాటకుల సౌకర్యాలను ప్రణాళికలో ముఖ్యంగా స్వదేశ్ దర్శన్ పర్యాటక అభివృద్ధి కార్యక్రమం కింద జిల్లాకు అనువైన ప్రాజెక్టులను గుర్తించి, నిధులు సమకూర్చుకునేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, వసతి, సమాచార బోర్డులు, భద్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, స్థానిక ఆహార సంస్కృతిని పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రాజశేఖర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి**

**- మార్చి 2027 నాటికి సమీకృత డివిజన్ కార్యాలయాల భవన నిర్మాణం పూర్తి చేయాలి**

**- గోదావరి పుష్కర ఘాట్ వద్ద 10 రోజుల్లోగా కాంక్రీట్ పనులు ప్రారంభించాలిలి**

**మంథని, అక్టోబర్-13, (వార్త వేదిక సూర్య):**





మంథని ప్రాంతంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులను ఆదేశించారు. మంగళ వారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి మంథని లోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు, మంథని--రామగుండం రహదారిపై హెలిప్యాడ్ నిర్మాణ పనులు, సమీకృత డివిజన్ కార్యాలయాల భవనం, నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ కార్యాల య భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రామగిరి మండలం లోని పన్నూరు క్రాస్ రోడ్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి, మరో 10 రోజుల్లోగా కాంక్రీట్ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన డిజైన్లను నాలుగు రోజుల్లోగా ఖరారు చేయాలని సూచించారు. అవసరమైన నిర్మాణ సామగ్రిని ముందుగానే సమకూర్చుకోవడంతో పాటు, రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న చెట్లు, పొదలను తొలగించే పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పనుల పురోగతికి ఆటంకంగా ఉన్న సమస్యలను ఆర్డీఓ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.గోదావరి పుష్కరాల ను దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ వద్ద నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రహదారి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేస్తూ, పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారి నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. మంథని--రామగుండం రహదారిపై ఉన్న హెలిప్యాడ్‌ను గోదావరి పుష్కరాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు.రామగిరి మండలంలోని పన్నూరు క్రాస్ రోడ్ వద్ద జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

మంథనిలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్దేశిత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.సమీకృత డివిజన్ కార్యాలయాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, మార్చి 2027 నాటికి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనులకు అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.మంథని మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటికే అధిక శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేందుకు వీలుగా భవనాన్ని వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, ఆర్డీవో సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్,సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

**మంథని, అక్టోబర్ -13 (వార్త వేదిక సూర్య):**



మంథని డివిజన్ లోని ముత్తారం మండల కేంద్రంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిఒచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్‌పామ్ సాగు ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ తోటల్లో సమర్థవంతమైన నీటి యాజమాన్యం, సమతుల్య పోషకాల వినియోగం ద్వారా పుష్పాల అభివృద్ధి, గెలల ఏర్పాటు, అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే ఆయిల్‌పామ్ సాగులో రైతులకు అవసరమైన స్లాషర్లు, ష్రెడర్లు, మినీ ట్రాక్టర్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలతో పాటు బిందు సేద్య పరికరాలపై ఉద్యానవన శాఖ ద్వారా రాయితీలు అందిస్తున్నట్లు వివరించారు. ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా కోకో సాగు చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని, కోకో సాగుకు కూడా ఉద్యానవన శాఖ ద్వారా రాయితీ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు.

అనంతరం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ డీజీఎం, జోనల్ మేనేజర్ ఎన్. హరి మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ తోటల్లో తమ సంస్థ ఉత్పత్తుల వినియోగం, వాటి ప్రయోజనాలను రైతులకు వివరించారు. సంస్థ సీనియర్ అగ్రానమిస్ట్ శ్రీ వినోద్ ఆయిల్‌పామ్ సాగులో ఎరువుల యాజమాన్యం, సమతుల్య పోషకాల వినియోగం, మొక్కల ఆరోగ్యకరమైన పెరుగుదల, అధిక దిగుబడుల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు సాంకేతిక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ సంస్థ బిజినెస్ మేనేజర్ వివేక్, పెద్దపల్లి మార్కెటింగ్ మేనేజర్ రాహుల్ కుమార్, రామగుండం ఉద్యానవన అధికారి జ్యోతి, ఉద్యానవన విస్తరణ అధికారి శ్రీ రాజశేఖర్, ఆయిల్‌పామ్ క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను రక్షిస్తున్న మంథని పోలీసులు

**- అక్టోబర్ 4న 31 గోవులు**

**- అక్టోబర్ 13న 11 పశువులను రక్షించిన మంథని పోలీసులు**

**మంథని, అక్టోబర్ -13 ( వార్త వేదిక సూర్య )**



మూగజీవాలైన గోవుల అక్రమ రవాణా మంథని ప్రాంతంలో ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్ర నుంచి కాళేశ్వరం మీదుగా హైదరాబాద్ వైపు గోవులను తరలిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. గోవుల రవాణాపై తగిన నిఘా లేకపోవడంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.హిందువులు గోమాతగా పూజించే ఆవులను అక్రమంగా తరలిస్తూ, వాటి పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పశువులను ఎలాంటి పరిస్థితుల్లో తరలిస్తున్నారు? వాటిని ఎక్కడికి తీసుకెళ్తున్నారు? అనే అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతు న్నారు.

**అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడేనా?**

మహారాష్ట్ర నుంచి కాళేశ్వరం మీదుగా సాగుతున్నట్లు చెబుతున్న పశువుల రవాణా మార్గాలపై పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. పశువులను తరలించే వాహనాలను తనిఖీ చేయడంతో పాటు, రవాణాకు సంబంధించిన అనుమతులు, పశువుల పరిస్థితి, వాటి గమ్యస్థానాలపై విచారణ చేపట్టాలని సూచిస్తున్నారు. రక్షించిన పశువులకు తగిన సంరక్షణ కల్పిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతర నిఘా, సమన్వయంతో కూడిన తనిఖీలు అవసరమనే అభిప్రాయాలు గా పశువులను రక్షిస్తున్న మంథని పోలీసులుమంథని పోలీసులు అక్టోబర్ 4న 31 పశువులను, అక్టోబర్ 13న మరో 11 పశువులను రక్షించడం ఈ వ్యవహారంపై దృష్టి సారించేలా చేసింది. రెండు సందర్భాల్లో కలిపి మొత్తం 42 పశువులను పోలీసులు రక్షించారు. ఈ ఘటనలు ప్రాంతంలో పశువుల రవాణాపై నిఘా, తనిఖీలను మరింత పెంచాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. పశువులను తరలించే వాహనాలను తనిఖీ చేయడంతో పాటు, రవాణాకు సంబంధించిన అనుమతులు, పశువుల పరిస్థితి, వాటి గమ్యస్థానాలపై విచారణ చేపట్టాలని సూచిస్తున్నారు. అక్రమంగా తరలిస్తున్న గోవులను రక్షించి బట్టుపల్లిలోని కపిల గోశాలకు తరలించిన మంథని పోలీసులకు గోశాల నిర్వాహకులు రమేష్, సరిత, పూజ, సర్పంచ్ రవి, గోమాత ప్రేమికులు రావుల సతీష్ , అనిల్ చారీ, తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మన జిల్లా - మన రామగిరి ఖిల్లా ట్రెక్కింగ్‌లో ప్రజలు పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ చారిత్రక వారసత్వాన్ని తెలుసుకునే అవకాశం**

**- మన జిల్లా -- మన రామగిరి ఖిల్లా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్**

**పెద్దపల్లి, అక్టోబర్ 13, (వార్త వేదిక సూర్య):**



జిల్లాలోని చారిత్రక వారసత్వ సంపద రామగిరి ఖిల్లా ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రకృతి అందాలను ఆస్వాదించడం, అటవీ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న 'మన జిల్లా -- మన రామగిరి ఖిల్లా' వాకింగ్, ట్రెక్కింగ్ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 'మన జిల్లా -- మన రామగిరి ఖిల్లా' వాకింగ్, ట్రెక్కింగ్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అక్టోబర్ 18వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు బేగంపేట గ్రామం నుంచి ట్రెక్కింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు రామగిరి ఖిల్లాను సందర్శించి, అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించడంతో పాటు చారిత్రక వారసత్వ విశేషాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**ట్రెక్కింగ్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే ఆసక్తిగల వారు పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ చారిత్రక ప్రదేశాల ప్రాధాన్యతను తెలుసుకునే ఒదుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు.

**అటవీ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి**

ట్రెక్కింగ్ సమయంలో అటవీ ప్రాంతంలోని చెట్లు, మొక్కలు, ఇతర వృక్షసంపదకు ఎలాంటి నష్టం కలిగించకుండా ప్రకృతిని పరిరక్షించాలని నిర్వాహకులు కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ బాధ్యతతో వ్యవహరిస్తూ అటవీ సంపదను కాపాడేందుకు సహకరించాలని సూచించారు.

**చారిత్రక వారసత్వాన్ని కాపాడుకోవాలి**

రామగిరి ఖిల్లా వంటి చారిత్రక ప్రదేశాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు, వాటి పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రకృతిని ఆస్వాదిస్తూ చారిత్రక వారసత్వాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏజే పెడల్స్ సైకిల్స్‌కు చెందిన అఖిల్ రెడ్డి, లెంకల మహిపాల్ రెడ్డి (మాజీ సైనికుడు, అంతర్జాతీయ పర్వతారోహకుడు), పెద్దపల్లి యువశక్తి సోషల్ మీడియా ప్రతినిధి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి



## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రూ.178.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, అక్టోంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని 117వ వార్డులో స్థానిక ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో రూ. 178.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా శంకుస్థాపన చేశారు. ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. 117వ వార్డులో రవాణా ఇబ్బందులను పూర్తిగా తొలగించేందుకు ఈ నూతన సీసీ రోడ్ల నిర్మాణం ఎంతగానో దోహదపడు తుందని, గుణాత్మక ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ మల్లయ్య. కాటేదాన్-- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు నత్తి ధనుంజయ, టి. ప్రేమ్ గౌడ్, మహేష్ గౌడ్, సరికొండ వెంకటేష్, లక్ష్మారెడ్డి, బొల్ల వెంకటేష్ నేత, బాస శ్రీనివాస్, గట్టయ్య, మస్నా వెంకటేష్, ఎల్లప్ప, పల్నాటి ఉదయ్, మాచర్ల రాము, సోమ శ్రీనివాస్ గుప్తా, బుచ్చయ్య గుప్తా, రాము గౌడ్, కోట పవన్ కుమార్, దసపతి రాజు, సనువుల్లా, హాతువుల్లా తదితరులు పాల్గొన్నారు.

## టీ ఎన్ జీ ఓస్ కాలనీలో రూ.67.34 లక్షలతో పార్కు ప్రారంభం

### ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం

రాజేంద్రనగర్, అక్టోంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :







రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని టీ ఎన్ జీ ఓస్ కాలనీలో రూ. 67.34 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన పార్కును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పార్కులు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంతో పాటు పిల్లలు ఆటలాడేందుకు, వృద్ధులు సేదతీరేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, కాటేదాన్--మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు నత్తి ధనుంజయ, టి. ప్రేమ్ గౌడ్, మహేష్ గౌడ్, సరికొండ వెంకటేష్, లక్ష్మారెడ్డి, బొల్ల వెంకటేష్ నేత, బాస శ్రీనివాస్, గట్టయ్య, మస్నా వెంకటేష్, ఎల్లప్ప, పల్నాటి ఉదయ్, మాచర్ల రాము, సోమ శ్రీనివాస్ గుప్తా, బుచ్చయ్య గుప్తా, రాము గౌడ్, కోట పవన్ కుమార్,రాము యాదవ్, దసపతి రాజు, సనువుల్లా, హాతువుల్లా తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్ రెడ్డి నగర్‌లో నర్సబాయి కుంట ప్రక్షాళనకు

# హైడ్రా చర్యలు



### - కుంట పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, పొదల తొలగింపు



రాజేంద్రనగర్, అక్టోంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, నవాబ్ సాహెబ్ కుంట ప్రాంతంలో ఉన్న నర్సబాయి కుంట పరిసరాల్లో హైడ్రా ఆధ్వర్యంలో శుభ్రత పనులు ముమ్మరంగా చేపట్టారు. కుంటల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఈ ప్రత్యేక పనులను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. కుంట చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు మరియు పొదలను సిబ్బంది తొలగించారు. ?పేరుకుపోయిన చెట్ల కొమ్మలను యంత్రాల సహాయంతో కత్తిరించి క్లియర్ చేశారు. ?కార్మికులు, యంత్రాలను రంగంలోకి దించి కుంట పరిసరాలను పూర్తిగా శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. జలవనరుల పరిరక్షణలో స్థానిక ప్రజలు సైతం భాగస్వాములు కావాలని అధికారులు కోరారు. కుంటల్లో ఎవరూ చెత్తాచెదారం వేయకుండా, పరిసరాల పరిశుభ్రతను కాపాడటంలో సహకరించాలని సూచించారు. అధికారుల నిరంతర పర్యవేక్షణతో పాటు ప్రజల చైతన్యం ఉంటేనే కుంటలను సంరక్షించి, భావితరాలకు అందించ గలమని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడు తున్నారు.

## దేవరకొండ డివిజన్‌లో దళితులు, దళిత మహిళలపై దాడులను అరికట్టాలి!




### అంటరానితనాన్ని నిర్మూలించాలి -- సమానత్వ భావనను పెంపొందించాలి

### దళిత రత్న ఎర్ర ఆంజనేయులు అంబేద్కర్ యువజన సంఘం, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు

దేవరకొండ అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య ):-

దేవరకొండ డివిజన్ మరియు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో దళితులు, దళిత మహిళలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్షులు దళిత రత్న ఎర్ర ఆంజనేయులు పేర్కొన్నారు. గ్రామాల్లో దళితులపై వివక్ష, అంటరానితనం, దాడులను నివారించేందుకు గ్రామపంచాయతీల ద్వారా గ్రామసభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని ఆయన కోరారు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా అంటరానితనం, కుల వివక్ష కొనసాగడం బాధాకరమని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సమానమే అనే భావన ప్రజల్లో బలంగా నాటుకుపోయేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా, చదువుకున్న దళిత నిరుద్యోగ యువతీ యువకులకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉపాధి అవకాశాలను బలోపేతం చేయాలని కోరారు దళితులపై దాడుల నివారణకు, అంటరానితనం నిర్మూలనకు, ఉపాధి అవకాశాల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌ను ఎర్ర ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎర్ర యాదయ్య, జోగు శ్రీనివాస్ పాల్గొన్నారు. కుల వివక్షను నిర్మూలిద్దాం -- సమానత్వాన్ని సాధిద్ద్ అంబేద్కర్ యువజన సంఘం -- దేవరకొండ డివిజన్

## నేడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటన

### పెద్ద అంబర్‌పేటలో విగ్రహ ప్రతిష్ఠ.. కోహెడలో కన్వెన్షన్ హాల్ ప్రారంభం....

### ఇబ్రహీంపట్నంలో నియోజకవర్గ స్థాయి బతుకమ్మ ఉత్సవాలు..

ఆదిభట్ల: అక్టోబర్ 13(వార్త వేదిక సూర్య).

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన వివరాలను వెల్లడించారు.

మధ్యాహ్నం 12 గంటలకు పెద్ద అంబర్‌పేటలోని సాయినగర్ కాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి, సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటి గంటకు కోహెడలో నూతనంగా ఏర్పాటు చేసిన కేజేఆర్ కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు ఇబ్రహీంపట్నం చౌరస్తాలో మల్‌రెడ్డి యువశక్తి ఆధ్వర్యంలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటారు.




ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల, మున్సిపల్, డివిజన్, గ్రామాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పత్రికా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.



## తుర్కపల్లిలో వైభవంగా అన్నపూర్ణాదేవి అలంకారం..

### మహిళలతో కుంకుమార్చన

తుర్కపల్లి 13 (వార్త వేదిక సూర్య ):

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఈరోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు రమాకాంత్ శర్మ గారి ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన సమర్పించి, అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. దేవాలయ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక అలంకారాలు, పూజా కార్యక్రమాలతో భక్తుల్లో భక్తిభావం వెల్లివిరిసింది.

## గుడిపల్లిలో ఘనంగా దుర్గామాత నవరాత్రులు

### అన్నదానం చేసిన డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి

దేవరకొండ అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య ):-







గుడిపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు సోమవారం రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కాలనీలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సూర్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు (ఎండీ ), డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి స్వయంగా ప్రారంభించి, పర్యవేక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు అనంతరం భక్తులు డాక్టర్ వెంకట్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించినారు

## దసరా కు నూతన దుస్తులను గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ ల కు కానుక అందజేసిన గుడిపల్లి సర్పంచ్ గుండ్రెడ్డి రాజశేఖర్ రెడ్డి

దేవరకొండ అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య):-



ఉమ్మడి పెద్ద అడిసర్లపల్లి మండల పరిధిలోని దసరా కానుక మంగళవారం రోజున గుడిపల్లి గ్రామపంచాయతీ పదిమంది వార్డు సభ్యులకి ఉపసర్పంచ్ గ్రామ కార్యదర్శి మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా పండుగ కానుకగా గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి వారికి నూతన వస్త్రాలను దసరా పండుగ కానుకగా అందించడం జరిగింది గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అందరూ బాగుండాలి అందరితో నేను ఉండాలి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ రెడ్డి ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీనయ్య వార్డు సభ్యులు ఎర్ర మహేశ్వరి కత్తుల రమేష్ గోలి స్వామి దారం సైదమ్మ బోడ నాగరాజు ఎర్ర వంశీకృష్ణ గణపురం రాధిక వట్టేపు శ్రీను వడ్లపల్లి శ్రావణ్య గ్రామపంచాయతీ సిబ్బంది గోలి ఈశ్వర్ వడ్లపల్లి వెంకటరెడ్డి భూతం యాదయ్య కొమ్ము దుర్గయ్య ఎర్ర వెంకటయ్య బోడ వెంకటయ్య గణపురం ముత్యాలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 146
బుధవారం
14 అక్టోబర్ 2026

# సమాచార హక్కు సామాన్యుడి వజ్రాయుధం

**21 ఏళ్లు పూర్తి చేసుకున్న సమాచార హక్కు చట్టం..**

**నిబంధనలు బలంగా ఉన్నా అమలులోనే వైఫల్యం**

**అప్పీళ్ల సత్వర పరిష్కారం, కమిషన్లలో ఖాళీల భర్తీ,**

**కార్యకర్తలకు రక్షణ కల్పించాలి**

**రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ జాతీయ అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ డిమాండ్**



దేవరకొండ అక్టోబర్ 13 ( వార్త వేదిక సూర్య):-

“భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ సమాచారం అనేది అధికారుల సొంత ఆస్తి కాదు.. అది ప్రజల రాజ్యాంగబద్ధమైన హక్కు. ప్రజల పన్నులతో నడిచే ప్రభుత్వాల్లో ‘మా డబ్బు -- మా లెక్క’ అని నిలదీసే సంపూర్ణ అధికారం ప్రతి పౌరుడికీ ఉంది” అని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ (ఎంటెక్) స్పష్టం చేశారు.

?సమాచార హక్కు చట్టం--2005 అమలులోకి వచ్చి నేటితో (12 అక్టోబర్ 2026) విజయవంతంగా 21 సంవత్సరాలు పూర్తి చేసుకుని 22వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న పౌరులకు సమాచార హక్కు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

?రాజ్యాంగ మూలాలు -- సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం

?ఈ సందర్భంగా కేతావత్ బాబురామ్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని అధికరణ 19(1)(ఎ) కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ, అధికరణ 21 కల్పించిన జీవించే హక్కుల నుంచే ఈ చట్టం రూపుదిద్దుకుందని వివరించారు. పాలనలో పారదర్శకత, సమాచారం తెలుసుకునే హక్కు లేకుండా భావప్రకటన స్వేచ్ఛకు పరిపూర్ణత ఉండదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. గ్రామాల్లోని రైతుల నుంచి నగరాల్లోని శ్రామికులు, విద్యార్థుల వరకు ప్రతి సామాన్యుడి చేతిలో ఇది అవినీతిని అడ్డుకునే రక్షణ కవచంగా నిలిచిందని పేర్కొన్నారు.

?గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలు, రెవెన్యూ, విద్యా, వైద్య, సంక్షేమ శాఖల్లో పనుల పరిపాలనా అనుమతులు, సాంకేతిక అనుమతులు, అంచనా వ్యయం, ఒప్పంద నిబంధనల వివరాలు, కొలతల పుస్తకాలు, బిల్లుల చెల్లింపుల ధ్రువీకరించిన ప్రతులను పౌరులు చట్టబద్ధంగా పొందవచ్చని చెప్పారు. తెలంగాణలో ధరణి, పహాణీలు, భూ రికార్డులు, మార్పిడి దరఖాస్తులు, విద్యార్థుల ఉపకార వేతనాలు, సంక్షేమ పథకాల పారదర్శకతలో ఈ చట్టం కీలకపాత్ర పోషిస్తోందని వివరించారు.

?చట్టంలోని సమగ్ర నిబంధనలు -- పౌరుల చట్టపరమైన హక్కులు

?చట్టంలోని కీలక నిబంధనలను ప్రస్తావిస్తూ ఆయన మాట్లాడుతూ.. సెక్షన్ 2(ఎఫ్), సెక్షన్ 2(జె)ల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లోని ఫైళ్లు, కాగితాలు, ఉత్తర్వులు, మెమోలు, ఒప్పందాలు, తనిఖీ నివేదికలను పౌరులు స్వయంగా పరిశీలించవచ్చని, పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అధికారిక ముద్రతో కూడిన ధ్రువీకరించిన ప్రతులు పొందే పూర్తి అధికారం ప్రజలకు ఉందని తెలిపారు. సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు బడ్జెట్లు, ఖర్చులు, పనుల అంచనాలు, సంక్షేమ పథకాల వివరాలను ప్రజలు అడగకముందే తమంతట తాముగా స్వచ్ఛందంగా అధికారిక అంతర్జాల వేదికల్లో, నోటీసు బోర్డులలో నిరంతరం వెల్లడించాల్సి ఉంటుందన్నారు.

?దరఖాస్తు విధానం గురించి వివరిస్తూ.. సెక్షన్ 6(1) ప్రకారం సామాన్యులు తెల్ల కాగితంపై సరళమైన భాషలో నేరుగా ప్రజా సమాచార అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని, పొరపాటున దరఖాస్తు వేరే కార్యాలయానికి వెళ్లినా సెక్షన్ 6(3) ప్రకారం 5 రోజుల్లోగా సరైన శాఖకు బదిలీ చేయాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. సెక్షన్ 7(1) ప్రకారం సాధారణ సమాచారాన్ని 30 రోజుల్లోగా, ప్రాణ రక్షణ లేదా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన సమాచారమైతే 48 గంటల్లోగా అందించాలని గుర్తుచేశారు. సెక్షన్ 7(5) ప్రకారం తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు రుసుము మినహాయింపు ఉందని, నిర్ణీత 30 రోజుల గడువు దాటిన తర్వాత ఇచ్చే సమాచారాన్ని సెక్షన్ 7(6) ప్రకారం పూర్తిగా ఉచితంగానే అందించాలని స్పష్టం చేశారు. ఒకవేళ సమాచారంలో కొంత భాగం మినహాయింపులకు లోబడి ఉన్నా, సెక్షన్ 10 ప్రకారం మిగిలిన ప్రజా ప్రయోజన సమాచారాన్ని వేరు చేసి తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గడువులోగా సమాచారం రాకపోయినా లేదా అసంపూర్ణంగా ఇచ్చినా సెక్షన్ 19(1) కింద మొదటి అప్పీల్, సెక్షన్ 19(3) కింద సమాచార కమిషన్‌కు రెండో అప్పీల్ చేసుకోవచ్చని వివరించారు. ఉద్దేశపూర్వకంగా సమాచారం దాచినా, ఆలస్యం చేసినా సెక్షన్ 20 ప్రకారం బాధ్యులైన అధికారులపై రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా రూ.25,000 వరకు జరిమానా విధించే అధికారం కమిషన్‌కు ఉందని తెలిపారు.

?చట్టం అమలులో వైఫల్యాలు -- విచారణల్లో తీవ్ర జాప్యం

?నిబంధనలు ఇంత పటిష్టంగా ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల చట్టం లక్ష్యం దెబ్బతింటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 30 రోజుల్లో రావాల్సిన సమాచారం కోసం ప్రజలు ఏళ్ల తరబడి మొదటి, రెండో అప్పీళ్ల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్లలో కమిషనర్ల ఖాళీలు పేరుకుపోవడం వల్ల వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో పడిపోతున్నాయని చెప్పారు. సమాచారం సకాలంలో అందకపోతే ఆ సమాచార విలువ నశిస్తుందని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రజా ప్రయోజనాల కోసం నిలదీసే సమాచార హక్కు కార్యకర్తలపై దాడులు, బెదిరింపులు పెరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర విఘాతమని, రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని స్పష్టం చేశారు.

?ప్రభుత్వాల ముందు సంస్థ 10 ప్రధాన డిమాండ్లు

?సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలయ్యేందుకు కేతావత్ బాబురామ్ నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కింది డిమాండ్లను ముందుంచారు:

?పెండింగ్ కేసుల పరిష్కారం: కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్లలో పేరుకుపోయిన రెండో అప్పీళ్లు, ఫిర్యాదులను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలి.

?కమిషనర్ల ఖాళీల భర్తీ: సమాచార కమిషన్లలో ఖాళీగా ఉన్న కమిషనర్ల పోస్టులను వెంటనే భర్తీ చేసి, పూర్తిస్థాయి సిబ్బంది, సాంకేతిక వసతులు కల్పించాలి.

?30 రోజుల గడువు పక్కా అమలు: సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల గడువులోగా నిర్దిష్ట సమాధానం ఇచ్చేలా అధికారులపై శాఖాపరమైన నిఘా పెట్టాలి.

?సెక్షన్ 4 స్వచ్ఛంద అమలు: ప్రభుత్వ ఖర్చులు, పనుల ఒప్పందాలు, నిధుల వినియోగాన్ని అధికారిక అంతర్జాల వేదికల్లో, గ్రామసభల్లో ప్రజల ముందుంచాలి.

?జరిమానా నిబంధనల పెంపు: సెక్షన్ 20 జరిమానాను రోజుకు రూ.1,000కి, గరిష్ఠ పరిమితిని రూ.1 లక్షకు పెంచేలా చట్ట సవరణ చేయాలి.

?ప్రతి 6 నెలలకు సమీక్షలు: జిల్లా, డివిజన్ స్థాయిలలో పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ల ఆధ్వర్యంలో తప్పనిసరి సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.

?కార్యకర్తలకు చట్టబద్ధ రక్షణ: ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే సమాచార హక్కు కార్యకర్తలకు రక్షణ కల్పించే ప్రత్యేక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

?పాఠ్యాంశాల్లో చేర్చడం: పాఠశాలలు, కళాశాలల పాఠ్యప్రణాళికలో సమాచార హక్కు చట్టం, పౌర హక్కులను పాఠ్యాంశాలుగా చేర్చాలి.

?అధికారులకు నిరంతర శిక్షణ: ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీల్ అధికారులకు చట్ట నిబంధనలపై క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలి.

?వార్షిక పనితీరు నివేదికలు: ప్రతి శాఖ తమ సమాచార హక్కు దరఖాస్తులు, ఇచ్చిన సమాచారం, తిరస్కరణల వివరాలతో వార్షిక నివేదికలను పారదర్శకంగా ప్రచురించాలి.

?ప్రశ్నించడం నేరం కాదు.. పౌరుడి హక్కు!

?”ప్రభుత్వ రికార్డులను ప్రశ్నించడం అధికారులను కించపరచడం కాదు; అది పరిపాలనను సంస్కరించే పౌర బాధ్యత. ప్రతి గ్రామంలో కనీసం నలుగురైనా సమాచార హక్కుపై అవగాహన ఉన్న పౌరులు తయారైనప్పుడే పాలనలో నిజమైన మార్పు వస్తుంది” అని కేతావత్ బాబురామ్ నాయక్ పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలు, రైతులు, బలహీన వర్గాల్లో చైతన్యాన్ని రగిలించేందుకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

?మా డబ్బు -- మా లెక్క! సమాచార హక్కు చట్టం వర్ధిల్లాలి -- అవినీతి రహిత భారతదేశం ఆవిష్కృతం కావాలని ఆయన కోరారు.



# నల్లగొండ



## బాబుల్ రెడ్డి నగర్‌లో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**- కూచిపూడి శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో అలరించిన విద్యార్థులు**

**-భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు శాస్త్రీయ నృత్యాలు దోహదం: ఎస్. వెంకటేష్**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :





రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో బొడ్రాయి వద్ద శ్రీ నవదుర్గ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమృత కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు తమ అద్భుతమైన నృత్య ప్రతిభ, హావభావాలు, లయబద్ధమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే శాస్త్రీయ నృత్యాలు మన దేశ గొప్పతనానికి ప్రతీకలని ఆయన అన్నారు. కూచిపూడి వంటి ప్రాచీన కళారూపాలను పరిరక్షించి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు కళలపై ఆసక్తి పెంపొందించు కోవాలని, కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలకు మరింత గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అమృత కళాక్షేత్రం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను వెంకటేష్ అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీ యడంతోపాటు, శాస్త్రీయ నృత్య సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి, ఆధ్యాత్మికతతోపాటు భారతీయ కళా సంప్రదా యాలకు ప్రాధాన్యతనివ్వడం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత కళాక్షేత్రం అధ్యక్షుడు వంగ శ్రీనాథ్ బాబు గౌడ్, గురువు కె. పావని నరేష్ గౌడ్, శ్రీ నవదుర్గ ఉత్సవ సమితి సభ్యులు, స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక**

సికింద్రాబాద్, అక్టోబర్ 13(వార్త వేదిక సూర్య)



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు వెస్ట్ మారేడ్‌పల్లిలోని పద్మశాలి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి మహిళా అభ్యుదయ సంఘం పద్మశాలి సేవా సమాజం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల పండుగ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతం దీపిక మాట్లాడుతూ..మహిళల ఐక్యతను చాటుతూ, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పడంతో పాటు మహిళల్లో ఆనందోత్సాహాలను నింపిందాని పేర్కొన్నారు.

## పల్లెపహాడ్‌గ్రామం లో ఘనంగా అన్నపూర్ణాదేవి అలంకారం

తుర్కపల్లి13( వార్త వేదిక సూర్య ):



తుర్కపల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో శ్రీ దుర్గామాత భవానీ సేవా సమితి ఆధ్వర్యంలో గత 12 ఏళ్లుగా అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనంతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాగుల లత మహేష్, వేద పండితులు రాళ్లబండి లంకేశ్వర్ చార్యులు, 19 మంది భవానీలు మాలధారణ భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో 17 వేల మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె




**- ఉద్యోగ భద్రత కల్పించాలి.. సేవలను క్రమబద్ధీకరించాలి**

**- వేతన సవరణ, వార్షిక ఇంక్రిమెంట్లు, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెకు దిగారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు తమ సేవలను తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ విధులను బహిష్కరించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఎన్‌హెచ్‌ఎం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏళ్ల తరబడి ప్రజారోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం, సేవలను క్రమబద్ధీకరించకపోవడం అన్యాయమని నిరసనకారులు పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ప్రస్తుత వేతన విధానాన్ని సవరించి స్థూల వేతనంలో 100 శాతం చెల్లింపులు అమలు చేయాలని, ప్రతి ఏడాది 5 శాతం వేతన పెంపు కల్పించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయడంతో పాటు సమగ్ర ఆరోగ్య బీమా, జీవిత బీమా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా సాధారణ వైద్య సేవలు, ఆన్‌లైన్ పోర్టల్ నమోదు ప్రక్రియలు, టీకాల కార్యక్రమాలు సహా తమ విధులను ఉద్యోగులు బహిష్కరించినట్లు జాయింట్ యాక్షన్ కమిటీ వెల్లడించింది. ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకునే వరకు నిరవధిక సమ్మె కొనసాగు తుందని ప్రకటించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజీ మిస్బా అహ్మద్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో కీలకంగా పని చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యో గులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.




## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులుడ పిఎసిఎస్ చైర్మన్ డా"దూదిపాల వేణుధర్ రెడ్డి

దేవరకొండ అక్టోబర్ 13 (వార్తా వేదిక సూర్య):-



మంగళవారం రోజున దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ గారి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ పెరుమాళ్ల మధు - అశ్వినీ గార్ల కుమారుడు గణదీప్ ఉత్కర్ష్ మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కొండమల్లెపల్లి పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణు ధర్ రెడ్డి కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్,పెండ్లిపాకల సర్పంచ్ బోయిని శేఖర్,యువజన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మెయిన్ పాష తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి...

**రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్.**

**బతుకమ్మ వేడుకల ఫొటోలు, వీడియో లతో విస్తృత ప్రచారం కల్పించాలి.**

**సూపర్ ఎల్.నినో ప్రభావాల పై బతుకమ్మ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి.**

హైదరాబాద్, అక్టోబర్ -13: (ప్రభాతవార్త)

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పార్కింగ్, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను విస్తృతంగా సేకరించి, ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినో పై అవగాహన కల్పించాలి:

ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలు పాటల్లో ప్రతిబింబించేలా చూడాలన్నారు.

ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన సందేశాలతో పాటలు రూపొందించేలా ప్రజలను, మహిళా సంఘాలను, యువతను ప్రోత్సహించాలని తెలిపారు. బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించే వేదికగా కూడా వినియోగించుకోవాలని సూచించారు.

పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి :

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాలకు బదిలీ చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఇందులో నాగర్ కర్నూల్ జిల్లాకు 20, ఖమ్మం జిల్లాకు 12 ప్రాజెక్టులను అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులను సంబంధిత స్థానిక ఇంజినీరింగ్ శాఖల సమన్వయంతో చేపట్టి, నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.

ఖమ్మం జిల్లాకు బదిలీ చేసిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక ఇంజినీరింగ్ శాఖలకు పనుల బాధ్యతలు అప్పగించి, పనుల అమలు, నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత బిల్లులను పర్యాటక కార్పొరేషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రెండు వారాల్లోగా డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి:

పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. అవసరమైన చోట కన్సల్టెన్సీ సహకారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రతి జిల్లాలో సంబంధిత ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా ఇంజినీరింగ్ శాఖలకు లేదా తగిన సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధి, భూమి లభ్యత, నిర్మాణ పనులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, అమలు గడువు వంటి అంశాలను డీపీఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.

హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో చర్యలు :

కొన్ని జిల్లాల్లో హరిత హోటళ్ల నిర్మాణ పనులు పాక్షికంగా పూర్తయిన నేపథ్యంలో, మిగిలిన పనులను పూర్తి చేసి వాటిని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎ. వాణీ ప్రసాద్ తెలిపారు.

ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంతో నిర్మాణ పనులను పూర్తి చేసి, నిర్దిష్ట కాలం పాటు నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

నిధుల వనరులను పరిశీలించి పర్యాటక ప్రణాళిక రూపొందించాలి:

ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళికతో పాటు ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, అమలు విధానం, పర్యాటకుల సౌకర్యాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు.

పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రైవేట్ పెట్టుబడులు వంటి అన్ని అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగు దొడ్లు, పార్కింగ్, వసతి, సమాచార బోర్డులు, భద్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, స్థానిక ఆహార సంస్కృతిని పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు.

ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని నియమించాలి :

రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. ఈ మేరకు జిల్లాలకు పంపిన పర్యాటక ప్రాంతాల జాబితాను పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో భద్రతా సిబ్బందిని నియమించే చర్యలు జిల్లా స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు.

# అధికారుల నిర్వహణ లోపంతో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన కేపీహెచ్ బి ఫుట్ ఓవర్

**పనిచేయని లిఫ్టులు.. ప్రజలకు తీవ్ర అసౌకర్యం.**

**పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం.**

**మద్యం బాబుల మందు సీసాలతో విసుగెత్తిపోయిన స్థానిక ప్రజలు.**

**స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధుల పర్యవేక్షణ.**

**సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ.**



కూకట్ పల్లి, అక్టోబర్ 13 (వార్త వేదిక సూర్య) :

నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రహదారిని దాటడానికి ఏర్పాటుచేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అధికారుల నిర్వహణ లోపించడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డలుగా మారుతున్నాయి. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్ ట్రీ పార్క్ వద్ద పాదాచారులు రోడ్డు దాటేందుకు ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్వహణ లోపించడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. పాదచారుల భద్రత కోసం ఏర్పాటు చేసిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రస్తుతం ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా, ప్రమాదకరంగా మారడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పనిచేయని లిఫ్టులు**

రోడ్డు దాటలేని వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన లిఫ్ట్ చాలా కాలంగా నిరుపయోగంగా ఉందని, లిఫ్ట మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఇటు రోడ్డు దాటలేక, అటు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నుండి వెళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇదే సమస్యను చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అపరిశుభ్రత, అసాంఘిక కార్యకలాపాలు**

ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మెట్లు ఎక్కి వెళ్దామంటే అక్కడ తీవ్ర అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. బ్రిడ్జి పరిసరాలలో చెత్త చెదరాలు పేరుకుపోవడంతో పాటు మందు బాబులు తాగిన మద్యం సీసాలు దర్శనం ఇస్తున్నాయి. బ్రిడ్జిపై లైటింగ్ సదుపాయం లేకపోవడంతో మహిళలు, విద్యార్థినులు చీకటి పడితే అటువైపు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. రాత్రి వేళల్లో గంజాయి, మద్యం సేవించే



అసాంఘిక శక్తులకు ఈ బ్రిడ్జి స్థావరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రోడ్డు దాటుతూ ప్రమాదాలకు గురవుతున్న పాదాచారులు**

సాయంత్రం, రాత్రి వేళల్లో బస్సులు, క్యాబ్‌లలో అవతలి వైపు దిగిన మహిళలు, యువతులు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఉపయోగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జిపై భద్రత లేకపోవడం, చీకటిగా ఉండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రద్దీగా ఉండే ప్రధాన రహదారిని దాటుతూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పరిస్థితిని పరిశీలించిన స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు**

మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్ ట్రీ పార్క్ వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉండడంతో పాటు అక్కడ నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద నెలకొన్న సమస్య లను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని స్థానికలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు నర్వ పవన్, తోట రమేష్,రేవతి,స్వర్ణ, గాయత్రి, వెంకటరమణ యాదవ్, తోట రాజశేఖర్, జగన్, స్వచ్ఛ భారత్ అభియాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాల్సిందే..




**ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమరభేరి!**

**ఉద్యోగాల క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి**

**61 ఏళ్లకు పదవీ విరమణ వయస్సు పెంచాలి.. రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలి**

**5 శాతం వార్షిక వేతన పెంపు, 8 శాతం ఆరోగ్య భత్యం కల్పించాలని డిమాండ్**

రాజేంద్రనగర్, అక్టోంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :

జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, తమ సేవలను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల జాతీయ ఆరోగ్య మిషన్ సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు.

ఏళ్ల తరబడి ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న ఉద్యోగులకు స్థిరమైన ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది 5 శాతం వేతన పెంపు, 8 శాతం ఆరోగ్య భత్యం లేదా విధేయత ప్రోత్సాహకం అందించాలని కోరారు. వేతన సవరణ సంఘం బకాయిలను వెంటనే చెల్లించాలని, పూర్తి స్థూల వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 61 ఏళ్లకు పెంచడంతోపాటు, పదవీ విరమణ సమయంలో రూ.20 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం లేదా ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం కింద ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ ధర్నాకు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మద్దతు ప్రకటించగా, పలువురు నాయకులు ఉద్యోగుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. తమ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

ఖమ్మం అక్టోబర్13(వార్తా వేదిక సూర్య )



వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద చేపడుతున్న గృహ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఈరోజు సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

పర్యటనలో భాగంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారుల వారీగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పునాది స్థాయిలో ఉన్న ఇళ్లు, గోడల నిర్మాణం జరుగుతున్న ఇళ్లు, ఇతర దశల్లో ఉన్న నిర్మాణాల వివరాలను సమీక్షించారు. ఇంకా పనులు ప్రారంభించని ఇళ్లకు సంబంధించిన కారణాలను గుర్తించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో జాప్యానికి కారణాలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు, ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. నిర్మాణ పనుల సమయంలో లబ్ధిదారులు ఎదుర్కొనే సమస్యలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పనులు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలన్నారు.

అలాగే, ప్రతి ఇంటి నిర్మాణ పురోగతిని క్రమం తప్పకుండా నమోదు చేయాలని, పనులు ప్రారంభం కాని ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు.

# కాంగ్రెస్ అసమర్థ పాలనతో రైతులకు తీవ్ర నష్టం

**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ప్రభుత్వ వైఫల్యంతో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరం**

**కరువు పరిస్థితులపై ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని పువ్వాడ డిమాండ్**

ఖమ్మం అక్టోబర్13(వార్తా వేదిక సూర్య )



కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి పరిస్థితి ఆందోళనకరంగా మారిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో నెలకొంటున్న కరువు పరిస్థితులు, సాగునీరు, విద్యుత్ కొరతతో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై గత తొమ్మిది నెలలుగా ప్రపంచ వాతావరణ నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులకు అవసరమైన నీరు, విద్యుత్ అందించలేని పరిస్థితి నెలకొనడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

రైతుల సమస్యలపై తక్షణమే స్పందించి, సాగునీరు, విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ ఇదే వైఖరిని కొనసాగిస్తే ప్రజాగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 146
బుధవారం
14 అక్టోబర్ 2026




టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తోన్న లేటెస్ట్ క్రేజీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్ 'జనవరి 12 విడుదల'. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా నటిస్తున్న ఈ సినిమాపై అనౌన్స్‌మెంట్ రోజే భారీ అంచనాలు నెలకొన్నాయి. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ భారీ చిత్రానికి వెల్లడించింది.

ఇక ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ పాత్రే సినిమాకి అసలైన హైలైట్‌గా నిలవబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. టాలీవుడ్‌లో వెంకీ మామ 40 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ సినీ లవర్స్‌ను

# ఊటీలో 'జనవరి 12 విడుదల' టీమ్.. సంక్రాంతికి బాక్సాఫీస్ బద్దలే

సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సమర్పిస్తుండగా.. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్డేట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.

'జనవరి 12 విడుదల' షూటింగ్‌ను ఏమాత్రం ఆలస్యం చేయకుండా శరవేగంగా పూర్తి చేస్తున్నారు డైరెక్టర్ అనిల్ రావిపూడి. గత నెలలో మైసూర్‌లో కీలక సన్నివేశాలతో పాటు ఒక కలర్‌ఫుల్ సాంగ్‌ను కంప్లీట్ చేసిన చిత్ర యూనిట్.. ఇప్పుడు నేరుగా అందాల ఊటీ కొండల్లో వాలింది. బ్యూటీఫుల్ ఊటీ షెడ్యూల్ నా అద్భుతమైన టీమ్‌తో మొదలైంది అంటూ డైరెక్టర్ అనిల్ రావిపూడి స్వయంగా ఓ వీడియో ద్వారా ఈ విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. అంతేకాదు, 2027 సంక్రాంతి బరిలో సినిమాను దించుతున్నామంటూ మరోసారి గుర్తుచేశారు.

ఈ తాజా ఊటీ షెడ్యూల్ దాదాపు 12 రోజుల పాటు నిరవధికంగా కొనసాగుతుందని, ఈ షెడ్యూల్‌లో రెండు పాటలతో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలను తెరకెక్కించనున్నట్లు నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ విపరీతంగా ఆకట్టుకుంది. ఆర్మీ యూనిఫామ్, కళ్లజోడు, మెడలో స్కార్ఫ్‌తో 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'గా వెంకటేష్ కనిపిస్తున్న తీరు సినిమాపై అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లింది. సాధారణంగా అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టైమింగ్‌తో వెంకీ నవ్విస్తుంటారు.. కానీ ఈసారి మిలిటరీ బ్యాక్‌డ్రాప్‌లో ఆయన చేస్తున్న ఈ సీరియస్ రోల్, దానికి తోడు నందమూరి కళ్యాణ్ రామ్ ఎనర్జిటిక్ పర్ఫార్మెన్స్ కలిస్తే థియేటర్లలో రచ్చ ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఈ చిత్రంలో వెంకటేష్ సరసన కీర్తి సురేష్ నటిస్తుండగా, కళ్యాణ్ రామ్ సరసన కృతి శెట్టి ఆకట్టుకోనున్నారు. సీనియర్ అండ్ యంగ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ మల్టీస్టారర్‌లో కేవలం యాక్షన్, కామెడీ మాత్రమే కాకుండా గ్లామర్ అండ్ పెర్ఫార్మెన్స్‌కు కూడా సమపాళ్లలో ప్రాధాన్యత ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి.. అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, వెంకీ – కళ్యాణ్ రామ్‌ల మాస్ అండ్ క్లాస్ కాంబినేషన్, మరోవైపు సంక్రాంతి సీజన్ సెంటిమెంట్ అన్నీ కలిసి ఈసారి బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్ సంచలనాలు సృష్టిస్తాయో చూడాలి.

# సాయి పల్లవితో 'జయమ్ము నిశ్చయమ్మురా 2' ప్రారంభం.. స్ట్రీమింగ్ డేట్ ఇదే!

ప్రముఖ నటుడు జగపతిబాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న సెలబ్రిటీ టాక్ షో 'జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి' రెండో సీజన్ ప్రారంభమవుతోంది. ఈసారి తొలి ఎపిసోడ్‌లో నటి సాయి పల్లవి సందడి చేయనున్నారు. తన సహజమైన నటనతో ప్రేక్షకులకు దగ్గరైన హైబ్రీడ్ పిల్ల.. ఈ షోలో తన సినీ ప్రయాణం, వ్యక్తిగత జ్ఞాపకాలు, తన ఆలోచనలకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకోనున్నారు.

తొలి సీజన్‌లో నాగార్జున, శ్రీలీల వంటి ప్రముఖులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలు, సినీ రంగంలో ఎదుర్కొన్న అనుభవాలు, [illegible] సంఘటనలపై జగపతిబాబు జరిపే సంభాషణలు ఈ షోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇప్పుడు రెండో సీజన్‌లోనూ ఇదే తరహాలో ఆసక్తికరమైన ముచ్చట్లు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.



సాయి పల్లవి ఎపిసోడ్‌పై ఆసక్తి పెరగడానికి మరో కారణం 'రామాయణ' సినిమా. ఈ చిత్రంలో ఆమె సీత పాత్రలో కనిపించనుండటంతో, ఆమె గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో జగపతిబాబుతో జరిగే సంభాషణలో తన కెరీర్‌కు సంబంధించిన విశేషాలతో పాటు, ప్రేక్షకులకు పెద్దగా తెలియని విషయాలను సాయి పల్లవి వెల్లడించనున్నట్లు షో నిర్వాహకులు తెలిపారు.

ఇదిలాఉంటే.. 'జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి' సీజన్ 2 అక్టోబర్ 16 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. అక్టోబర్ 18, ఆదివారం సాయంత్రం 7:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. సాయి పల్లవితో ప్రారంభమవుతున్న ఈ కొత్త సీజన్‌లో ఇంకా ఎస్థాయి సెలబ్రిటీలు వస్తారో, ఎలాంటి ఆసక్తికరమైన విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

# రామ్ చరణ్ జోడీగా.. విక్రమ్ కూతురు



రామ్ చరణ్, సుకుమార్ కాంబోలో తెరకెక్కే మూవీ దసరాకు ఆరంభమవుతుందని సమాచారం. గతంలో వీరిద్దరి కలయికలో రూపొందిన 'రంగస్థలం' బిగ్ హిట్‌గా నిలచింది. దాంతో చెర్రీ–సుక్కు కొత్త ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు సహజమే. అయితే అంతకు మించి అభిమానుల్లో అంచనాలు అధికం కావడానికి మరో బలమైన కారణం ఉంది. మెగా కాంపౌండ్ కే చెందిన అల్లు అర్జున్‌తో సుకుమార్ 'పుష్ప' రెండు భాగాలతో బంపర్ హిట్స్ చూశారు. ఆ రెండు సినిమాలలాగే చెర్రీతో సుక్కు తెరకెక్కించబోయే మూవీ కూడా బిగ్ హిట్ కావాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ జోడీగా 'ధురంధర్' బ్యూటీ సారా అర్జున్ ను ఎంపిక చేసినట్టు విశేషంగా వినిపిస్తోంది. దాంతో మరింత ఇంట్రెస్ట్ కలుగుతోంది.

బాలనటిగానూ భళా..

సారా అర్జున్ ఒకప్పుడు బాలనటిగా అలరించింది. విక్రమ్ హీరోగా రూపొందిన 'దైవ తిరుమగల్' సినిమాలో ఆయన కూతురుగా నటించి సారా అర్జున్ భలేగా ఆకట్టుకుంది. ఆ చిత్రం తెలుగులో 'నాన్న' పేరుతో అనువాదమైంది. దాంతో తెలుగువారినీ సారా అభినయం ఆకర్షించింది. నాన్న సినిమాతో తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ బేస్ సృష్టించుకున్న సారా ఆపై రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో రూపొందిన 'దాగుడుమూత దండాకోర్'లోనూ చిన్నారి సారా అర్జున్ తనదైన నటనతో మురిపించింది. 'ధురంధర్' చిత్రంలో రణవీర్ సింగ్ సరసన నాయికగా నటించి ఆకట్టుకుంది. ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ స్టేటస్ సొంతం చేసుకుని బాలీవుడ్‌లో బిజీ స్టార్‌గా ఓ వెలుగు వెలుగుతుంది దాంతో గుణశేఖర్ తన 'యుఫోరియా'లో చైత్ర పాత్రలో సారాను నటింపచేశారు. ఈ మూవీలోనూ నటిగా మంచి మార్కులు సంపాదించింది సారా. ఇలా తెలుగువారికి ఇంతకు ముందే పరిచయమైన సారా అర్జున్ ఇప్పుడు రామ్ చరణ్ లాంటి స్టార్ హీరో సరసన జోడీగా నటించడం విశేషంగా మారింది.

మొదలు కాకముందే..

రామ్ చరణ్ – సుకుమార్ కాంబోలో తెరకెక్కబోయే రెండో సినిమాలో సారా అర్జున్ హీరోయిన్ అవ్వడం ఓ విశేషమైతే, ఈ చిత్రంతో తొలిసారి సుకుమార్, దేవిశ్రీ ప్రసాద్ బాణీలను వీడడం మరో సంగతి. ఇప్పటి దాకా దేవిశ్రీ స్వరాలతోనే సాగిన సుకుమార్ మొదటిసారి అనిరుధ్ రవిచందర్ ను ఈ ప్రాజెక్ట్ కోసం సంగీత దర్శకునిగా ఎన్నుకున్నారు. ఇక ఈ చిత్రంలో రామ్ చరణ్ కు ప్రతినాయకునిగా నటించేది ఎవరు అన్న అంశంపైనా చర్చ సాగుతోంది.

ఒకప్పుడు యాంగ్రీ మేన్‌గా జనాన్ని ఆకట్టుకున్న డాక్టర్ రాజశేఖర్ పేరును ఈ సినిమాలో ప్రతినాయకుని పాత్ర కోసం పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో చిరంజీవి హీరోగా తెరకెక్కిన 'ఆరాధన' చిత్రంలో రాజశేఖర్ కీ రోల్ పోషించారు. ఇప్పుడు చిరంజీవి తనయుడు రామ్ చరణ్ సినిమాలోనూ నటించడానికి రాజశేఖర్ ఆసక్తి చూపిస్తున్నారని సమాచారం. ఇలా ప్రాజెక్ట్ పట్టాలెక్కక ముందు నుంచే రామ్ చరణ్ – సుకుమార్ కొత్త సినిమా ముచ్చట్లు వినిపిస్తున్నాయి. మరి ఆరంభమైన తరువాత ఇంకెన్ని విశేషాలు వినిపిస్తాయో చూద్దాం.

# ప్రపంచ బాక్సాఫీస్‌పై జక్కన్న గురి





## ఆ నంబర్లు చూస్తే షాకవ్వాల్సిందే!

దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం వారణాసి . బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి గ్లోబల్ హిట్ల తర్వాత రాజమౌళి నుంచి వస్తున్న ఈ ప్రాజెక్ట్ మీద అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మలయాళ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారు. కె.ఎల్. నారాయణ, ఎస్.ఎస్. కార్తికేయ ఈ చిత్రాన్ని దాదాపు రూ.1300 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ సినిమా విడుదల కోసం జక్కన్న హాలీవుడ్ స్థాయి ప్లాన్ వేసినట్లు సమాచారం. మరి రాజమౌళి వేసిన ఆ మాస్టర్ ప్లాన్ ఏంటో తెలుసుకుందాం.

దర్శకధీరుడు ఈ చిత్రాన్ని కేవలం భారత్‌కే పరిమితం చేయకుండా, ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టించేలా భారీ ప్రణాళికలు రచిస్తున్నారు. వచ్చే ఏడాది రాబోతున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 60 వేల నుంచి 65 వేల స్క్రీన్లలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర అమెరికా, చైనా మార్కెట్లలో ఒకేసారి భారీ స్థాయిలో సినిమాను రిలీజ్ చేసేందుకు రాజమౌళి అక్కడి ప్రముఖ డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. హాలీవుడ్ స్టార్ హీరోల సినిమాలకు మాత్రమే సాధ్యమయ్యే ఈ రేంజ్ వైడ్ రిలీజ్ ప్లాన్ చూస్తుంటే.. రాజమౌళి ఆలోచనలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

కేవలం స్క్రీన్ల మేనేజ్‌మెంట్‌తో పాటు కలెక్షన్ల విషయంలోనూ జక్కన్న మాస్టర్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఒక్క నార్త్ అమెరికా మార్కెట్లోనే కనీసం 50 మిలియన్ డాలర్ల వసూళ్లను సాధించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. హాలీవుడ్ స్థాయి సినిమాలకే ఇంత పెద్ద మొత్తంలో వసూళ్లను ఆశించడం సవాలుతో కూడుకున్న అంశం. కానీ, రాజమౌళికి అసాధ్యమైనది అంటూ ఏదీ లేదని ఆయన గత సినిమాలే నిరూపించాయి. తెలుగు సినిమాకు ఆస్కార్ అవార్డు తెచ్చిపెట్టిన ఆయన, ఇప్పుడు 'వారణాసి'తో గ్లోబల్ స్థాయిలో మన సినిమా పేరు మారుమోగిపోయేలా కంకణం కట్టుకున్నారు. 'ఆర్‌ఆర్‌ఆర్'తో గ్లోబల్ ఆడియెన్స్‌ను ఫిదా చేసిన రాజమౌళి, ఈసారితో ఏకంగా వరల్డ్ సినిమా రికార్డులన్నింటినీ తిరగరాయాలని చూస్తున్నారు.

ఇక గ్లోబల్ అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మహేశ్ బాబు లుక్, ఆయన బాడీ లాంగ్వేజ్ సరికొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. మహేశ్ బాబు క్రేజ్, రాజమౌళి టేకింగ్ మ్యాజిక్ తోడైతే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సునామీ సృష్టిస్తుందో ఊహించడం కూడా కష్టమేనని అభిమానులు ధీమాగా ఉన్నారు. మరి రాజమౌళి వేస్తున్న ఈ గ్లోబల్ వ్యూహాలు ఏ మేరకు ఫలిస్తాయి? 'వారణాసి' సినిమా ప్రపంచ సినిమా చరిత్రలో ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుంది? ఇవన్నీ తెలియాలంటే సినిమా విడుదల వరకు వెయిట్ చేయాల్సిందే.

# 'కరికాల'లో సాక్షి మడోల్కర్.. సందీప్ కిషన్‌తో మరో ఛాన్స్



'బబుల్ గమ్' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సాక్షి మడోల్కర్... ఆ సినిమా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోయినా... అవకాశాలను మాత్రం పొందుతోంది. ప్రస్తుతం శ్రీవిష్ణు 'ఫ్యామిలీ ప్యాక్'లో నటిస్తున్న సాక్షి మడోల్కర్ తాజాగా మరో ప్రాజెక్ట్ ను తన కిట్‌లో వేసుకుంది. సందీప్ కిషన్ హీరోగా 'శంబాల' ఫేమ్ యుగంధర్ ముని రూపొందిస్తున్న 'కరికాల' సినిమాలో ఈమె హీరోయిన్‌గా చేస్తోంది.

ఇప్పటికే ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా కేథరిన్ థ్రెసా పేరును ప్రకటించారు. ఈ సినిమాను మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా మొదటి చాప్టర్ 2027 జూలై 2న , రెండో చాప్టర్ 2027 అక్టోబర్ 28న విడుదల కాబోతోన్నట్టుగా మేకర్స్ ప్రకటించారు.

వరల్డ్ క్లాస్ టెక్నాలజీ, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్, అత్యద్భుతమైన కథనంతో 'కరికాల' పాన్ ఇండియన్ సినిమాగా రాబోతోందని మేకర్స్ తెలిపారు. భారతీయ ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన సోషియో–ఫాంటసీ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా 'కరికాల' టీం పని చేస్తోందని అన్నారు. ఈ సినిమాకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. ఈ నెల 15న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరగబోతున్నాయి.

## 34 ఏళ్లకే 'బ్రేకింగ్ బ్యాడ్' నటుడు కన్నుమూత

హాలీవుడ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ టెలివిజన్ సిరీస్ 'బ్రేకింగ్ బ్యాడ్' (దీతీముఎఅఅస్త్ర ధీుఎ) ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఆర్జే మిట్టే (=జీ వీఞవ) 34 ఏళ్ల వయసులో కన్నుమూశారు. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం బ్రౌన్స్‌విల్లేలో అక్టోబర్ 12న ఆయన ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు ప్రతినిధులు ధ్రువీకరించారు. ఆయన మృతిపై వార్తలు వెలువడటంతో అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

'బ్రేకింగ్ బ్యాడ్'లో వాల్టర్ వైట్ కుమారుడు వాల్టర్ వైట్ జూనియర్ పాత్రలో నటించి ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న మిట్టే, నటుడిగానే కాకుండా వైకల్యాలున్న వ్యక్తుల హక్కుల కోసం గళమెత్తిన సామాజిక కార్యకర్తగానూ గుర్తింపు పొందారు. ఆయన మరణం సినీ పరిశ్రమకు తీరని లోటుగా మారింది.

**'బ్రేకింగ్ బ్యాడ్'తో ప్రపంచవ్యాప్త గుర్తింపు**

2008లో ప్రారంభమైన 'బ్రేకింగ్ బ్యాడ్' సిరీస్‌లోని ఐదు సీజన్లలోనూ ఆర్జే మిట్టే కీలక పాత్ర పోషించారు. ప్రముఖ నటుడు బ్రయాన్ క్రాన్స్టన్ పోషించిన వాల్టర్ వైట్ కుమారుడిగా ఆయన సహజ నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. తన నిజ జీవిత అనుభవాలకు దగ్గరగా ఉండే పాత్రను తెరపై సహజంగా ఆవిష్కరించి ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. మిట్టేకు చిన్నతనం నుంచే సెరిబ్రల్ పాల్సీ (జవతీవఎత్తుశ్రీ ఞుశ్రీంఎ) సమస్య ఉంది. అదే పరిస్థితితో జీవించే యువకుడి పాత్రను 'బ్రేకింగ్ బ్యాడ్'లో పోషించడం ద్వారా వైకల్యాలున్న వ్యక్తుల జీవితాలపై అవగాహన పెరగడానికి ఆయన దోహదపడ్డారు.

**బ్రయాన్ క్రాన్స్టన్ భావోద్వేగ నివాళి**

తనతో కలిసి నటించిన ఆర్జే మిట్టే మరణవార్తపై 'బ్రేకింగ్ బ్యాడ్'లో ఆయన తండ్రిగా నటించిన బ్రయాన్ క్రాన్స్టన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మిట్టేను 14 ఏళ్ల వయసులో కలుసుకున్నానని, అప్పటి నుంచి ఆయన ఎదుగుదలను దగ్గరగా చూశానని గుర్తుచేసుకున్నారు. వైకల్యాన్ని అడ్డంకిగా భావించకుండా ఎంతో పట్టుదలతో ముందుకు సాగారని ప్రశంసించారు. ఇటీవలే ఇద్దరం ఒకరికొకరం మెసేజ్‌లు పంపించుకున్నామని, కలిసి భోజనం చేయాలని కూడా అనుకున్నామని క్రాన్స్టన్ వెల్లడించారు. మిట్టేను ఎంతో మిస్ అవుతానంటూ భావోద్వేగం చెందారు.

**మృతిపై కొనసాగుతున్న విచారణ**

అయితే.. ఆర్జే మిట్టే మరణానికి సంబంధించి ఆయన ప్రతినిధి ఆత్మహత్యగా ధ్రువీకరించినట్లు కొన్ని మీడియా సంస్థలు నివేదించాయి. కాగా బ్రౌన్స్‌విల్లే పోలీసులు మాత్రం మిట్టే మరణానికి గల కారణంపై ఇంకా విచారణ కొనసాగుతోందని తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు కూడా వార్తలు వెలువడ్డాయి. అధికారిక విచారణ పూర్తయ్యే వరకు మరణానికి సంబంధించిన వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and Printed at **SURYA DIGITAL PRINTERS,** H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State -508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:-TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com